నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక
NN NEWS నగరనిజం

సంపుటి : 12 | సంచిక : 272 | రంగారెడ్డి | ఎడిటర్ : ఏలె. పురుషోత్తం | 21 శనివారం,డిసెంబర్,2024 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

# విదేశీయుల సంస్థలతో అక్రమ ఒప్పందం

## దోచుకున్నదంతా కక్కిస్తాం...

**రూ.55 కోట్లు కాదు..**

**రూ.600 కోట్లు ప్రణాళిక**

**ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**




**హైదరాబాద్ / నగరనిజం :** ఈ కార్ రేసింగ్ సంస్థతో జరిగిన కేటీఆర్ లోపాయికారీ ఒప్పందం అంతా ప్రజల ముందు పెడతానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ-ఫార్ములా రేసింగ్ పై వెంటనే విచారణ జరపాలని అధికారులకు సూచించానని వెల్లడించారు. ఈ-కార్ రేస్ అగ్రిమెంట్ రూ.55 కోట్లు కాదు.. రూ.600 కోట్లు అంటూ లెక్క బయట పెట్టారు. రూ.600 కోట్లు లూటీ చేయాలని ఫార్ములా ఈ-రేస్ తెచ్చారని ఆరోపించారు. ఫార్ములా- ఈ కార్ రేసింగ్ ప్రతినిధులు వచ్చి తమను కలిశారని రేవంత్ రెడ్డి తెలిపారు. రూ. 600 కోట్ల పెండింగ్ నిధులు రావాల్సి ఉందని.. ఇవ్వమని అడిగారని చెప్పారు. మీరు ఊ అంటే.. మరోసారి ఈ-కార్ రేసింగ్ నిర్వహిస్తామని నిర్వాహకులు తన వద్దకు వచ్చినట్లు సీఎం వెల్లడించారు. ఈ కార్ రేసింగ్ గురించి సభలో చర్చించాలని కేటీఆర్ ఇన్నాళ్లు ఎందుకు అడగలేదని ప్రశ్నించారు. హెచ్ఎండీఏ ఖాతాలోని కోట్ల నిధులు నేరుగా లండన్ లోని కంపెనీకి ఎలా వెళ్తాయి..? అని ప్రశ్నించారు. తాను జాగ్రత్తపడటం వల్ల హెచ్ఎండీఏకు రూ. 450 కోట్లు మిగిలాయని చెప్పారు. మిగతా డబ్బుల కోసం వాళ్లు వచ్చినప్పుడే ఈ విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. ఓఆర్ఆర్ అమ్మినా.. హెచ్ఎండీఏ నిధులు కాజేసినా.. అడగద్దన్నట్లు మాట్లాడుతున్నారని సీఎం రేవంత్ ఫైర్ అయ్యారు. మంత్రివర్గం ఆమోదం లేకుండా ప్రజల డబ్బును దుబారాగా ఎలా ఖర్చు పెడతారన్నారు. ప్రతిపక్ష పార్టీ వచ్చి కీలకమైన అంశంపై సభలో ఎందుకు చర్చించటం లేదన్నారు. కీలకమైన అంశంపై మంచి సూచనలు చేసే బాధ్యత ప్రతిపక్ష పార్టీకి లేదా? అని ప్రశ్నించారు. హరీశ్ రావు కోరిక మేరకే ఓఆర్ఆర్ టెండర్లపై సమగ్ర విచారణను ఆదేశించామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**ఏసీబీ విచారణలో ఉన్నందునా ఇప్పుడు ఫార్ములా- పూర్తి వివరాలు చెప్పలేనని...**

**.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ....**






**రెవెన్యూ,గృహనిర్మాణం, సమాచార, ప్రజా సంబంధాల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అసెంబ్లీ లో మాట్లాడుతూ...**

రాష్ట్రంలో ఉన్న లక్షలాది మంది రైతన్నలకు, భూములు ఉన్న రైతులకు ఒక భరోసా కల్పించే దాంట్లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ఆనాటి ప్రభుత్వంలో ధరణి ద్వారా కానీ 2020 చట్టం ద్వారా గాని ఏదైతే రైతులకు ఇబ్బంది కలిగిందో ఏదైతే నష్టం కలిగిందో దాన్ని 2024 భూభారతి తెలంగాణ చట్టం ద్వారా సవరించి స్పీకర్ అనుమతితో 17వ తారీఖున ఈనెల ఇదే సభలో బిల్లు ప్రవేశ పెట్టడం జరిగిందని కొన్ని అంశాల ద్వారా ఈ సభలో ఉండే సభ్యులతో పాటు రాష్ట్రంలో ఉండే లక్షలాదిమంది భూములు ఉన్న రైతన్నలకు అభద్రతాలలో ఏదైతే ఉన్నారో వారికి ఒక భరోసా కల్పించే ఈ కొత్త చట్టాన్ని ఈ దేశానికి ఒక రోల్ మోడల్‌గా ఉండే చట్టం తేవడం జరిగింది. దాంట్లో మొన్న కొన్ని అంశాలు తమ ముందు ఉంచలేకపోయాను అధ్యక్ష... ఈ దేశానికి కానీ మన రాష్ట్రానికి కానీ సంబంధించి ఒకసారి గత చరిత్రను పరిశీలిస్తే భూమికోసం, భుక్తి కోసం వేలాది పీడిత రైతులు కూలీలు తెలంగాణ సాయుధ పోరాటం పాల్గొన్న చరిత్రలో చరుతాత్మకంగా ఘటం... అదే రకంగా ఈ ఘటానికి ఈ ఉద్యమానికి ప్రధానమైన కారణం నిజం కాలినాటి భూ సమస్యలు నిజాం సంస్థలోని ఉద్యోగులు, జాగిర్‌దారులు, దేశ్ముకులు ,దేశ్పాండ్యులు లాంటి భూస్వాములంతా అధికార దర్పంతో ఆనాటి ప్రభుత్వం ఏదైతే అధికారం దుర్గంతో దరిణి 2020 చట్టాన్ని తీసుకొచ్చి ప్రజల నెత్తిన రుద్దిందో అటువంటి చట్టాన్ని గతంలో నిజాం నవాబు కంటే ముందు కూడా అదే పద్ధతి ఉండేది అధ్యక్ష ...అదే రకంగా ఈ ధరిణి సమస్యలు పరిష్కరించలేకపోవటం క్షేత్రస్థాయిలో బాధితుల బాధను అర్థం చేసుకోకపోవడం జరిగిన ఎలాంటి సమస్యలు కూడా లేవని బుకాయించడం ఆనాటి ప్రభుత్వం ప్రత్యక్షంగా చూసాం... తప్పు ఒకరిది శిక్ష మరొకరిది తప్పు చేసిన దొరవారు... శిక్ష అనుభవించింది మాత్రం అమాయక ప్రజలు... అనాచితంగా రాత్రికి రాత్రే గడీల మధ్య చట్టం తీసుకొచ్చి తప్పు చేసింది ఆ దొరవారు కానీ శిక్ష అనుభవించింది మాత్రం గ్రామీణ ప్రాంతాలు ఉండే సామాన్య భూములు ఉన్న పేద రైతులు అధ్యక్ష... అదే రకంగా ఎలా ఇబ్బంది పడ్డారో ఒక ఎగ్జాంపుల్‌గా ఈ వేదిక ద్వారా మీ పర్మిషన్తో చెప్పదలుచుకున్నాను... సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం కేంద్రానికి చెందిన మధ్యల కృష్ణయ్య అనే దళిత రైతు 73 సంవత్సరాలు.. ఇదే గ్రామానికి చెందిన ఒక రైతు 35వేల క్రితం 1452 సర్వే నెంబర్లులో ఏడు ఎకరాల భూమిని కొనుగోలు చేశారు . అధ్యక్ష... ధరిణీ వచ్చిన తర్వాత 35 ఏళ్ల క్రితం కొన్న భూమి ఏదైతే ఉందో పొజిషన్లో ఏదైతే ఉన్నారో దాన్ని ధరిణీ కారణంగా ఆ భూమిలో ఉన్న రికార్డులన్నీ తారుమారు చేశారు... ఆ కారణం చేత జనవరి 22వ తారీకు 2023 నాడు 73 వయసు సంవత్సరాల వయసున్న మధ్యల కృష్ణయ్య ఆ బాధను తట్టుకోలేకుండా ఆత్మహత్య చేసుకున్నారు.. అంటే ఇటువంటి కృష్ణయ్య లాంటి వాళ్లు కొన్ని వేల మంది బాధితులు ,రైతులు ఆనాటి చట్టం ద్వారా ప్రత్యక్షంగా నష్టం కలిగింది.... అని తమరికి నివేదిక ద్వారా తెలియజేస్తున్నాను... అధ్యక్ష మనం చిన్నప్పుడు ఒక పిట్ట కథ మీకు చెప్పాల్సిన అవసరం ఉంది అధ్యక్షా... రెండు రెట్ట ముక్కలు ఉంటాయి. ఆ రొట్టె ముక్కల్లో ఒక పిల్లి ఆ సైజ్ ఎక్కువ ఉంది ఇంకొక సైజు ఎక్కువగా ఉందని కొట్లాడుతుంటాయి. ఆ పంచాయతీ కోతి దగ్గరికి వెళుతుంది.. చివరికి రెండు పిల్లిలది కాదని ఆ రెండు రొట్టె ముక్కల్ని కోతి తినేస్తుంది ...అదే విధంగా ధరిణీ కూడా కాన్సెప్ట్ కూడా అదే.... అని ఆయన అన్నారు. దళిత గిరిజన మైనార్టీ బీసీల వేలాది ఎకరాల భూములను ఆనాటి పెద్దలు ఈ సామెత లాగానే తన్నుకుపోయారని.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు...

## ఈనెల 27కు వాయిదా



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లంచ్ మోషన్ పిటిషన్‌పై హైకోర్టులో శుక్రవారం సాయంత్రం విచారణ జరిగింది. ఫార్ములా- ఈ కార్ రేస్ అంశంలో ఏసీబీ కేసుపై కేటీఆర్ క్వాష్ పిటిషన్ పై వాదనాలు ముగిసాయి. కేటీఆర్ తరపున సుప్రీంకోర్టు సీనియర్ లాయర్ సుందరం వాదనలు వినిపించారు. ఏసీబీ ఎఫ్ఐఆర్ కొట్టివేయాలని కేటీఆర్ లాయర్ వాదించారు. మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వొద్దని ఏజీ సుదర్శన్ రెడ్డి హైకోర్టును కోరారు. కేటీఆర్ ను వారం రోజుల వరకు అరెస్టు చేయవద్దని హైకోర్టు స్పష్టం చేసింది. ఏసీబీ దర్యాప్తు కొనసాగించవచ్చని తెలిపిన కోర్టు కేసు విచారణను ఈనెల 27 కు వాయిదా వేసింది. దీంతో ఫార్ములా- ఈ కార్ రేసింగ్ కేసులో కేటీఆర్ కు ఊరట లభించింది.నగదు బదిలీ అయిన ఫార్ములా సంస్థను ఎఫ్ఐఆర్ లో చేర్చలేదని కేటీఆర్ తరపు లాయర్ సుందరం వెల్లడించారు. అక్రమాలు జరిగాయని ఎలా చెబుతారు...? అని లాయర్ సుందరం ప్రశ్నించారు. సొంత అవసరాలకు డబ్బు వాడుకుంటేనే నేరం అవుతుందన్నారు. ఈ కేసులో సొంతానికి డబ్బు వాడుకున్న ఘటనే లేదని న్యాయవాది సుందరం స్పష్టం చేశారు. ప్రభుత్వం తరపున ఏజీ సుదర్శన్ రెడ్డి హైకోర్టులో వాదనలు వినిపించారు. ఎఫ్ఐఆర్ నమోదు ప్రాథమిక అంశం మాత్రమేనని ఏజీ సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. ఎఫ్ఐఆర్ లో పేర్కొన్న అంశాలే అంతిమం కాదని, దర్యాప్తులో తేలే విషయాల ఆధారంగా సెక్షన్లు చేరుస్తామని తెలిపారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్ అంశంపై రెండు నెలల క్రితమే కేసు నమోదుకు నిర్ణయించి, కేసు నమోదుపై గవర్నర్ నిర్ణయానికి పంపారని ఆయన పేర్కొన్నారు. గవర్నర్ ఆమోదించాక కేసు నమోదు చేశారని తెలిపారు. గవర్నర్ అనుమతి కాపీని కోర్టు అడగడంతో అందించారు. ఫార్ములా సంస్థకు డబ్బు విదేశీ కరెన్సీలో చెల్లించారని చెప్పారు. విదేశీ కరెన్సీలో చెల్లింపుతో హెచ్ఎండీఏపై అధిక భారం పడిందన్న ఏజీ సుదర్శన్ విదేశీ కరెన్సీలో చెల్లింపు కోసం ఆర్బీఐ అనుమతి తీసుకోలేదని ఆరోపించారు.

## మేం ఎలాంటి తప్పు చేయలేదు: హరీశ్ రావు



తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు శుక్రవారం ఉదయం ప్రారంభమై కొనసాగుతున్నాయి. అసెంబ్లీ నడిచే సమయంలో ఒక ఎమ్మెల్యేపై అక్రమ కేసు పెట్టారని మాజీ మంత్రి హరీశ్ రావు తెలిపారు. ఫార్ములా-ఈ రేస్ అంశంలో స్పీకర్ ను ఛాంబర్ లో కలిసి విజ్ఞప్తి చేశామన్నారు. ఫార్ములా-ఈ కార్ రేసు అంశంలో రకరకాల లీకులు ఇస్తున్నారని మండిపడ్డారు. కేటీఆర్ ను అప్రతిష్టపాలు చేసి బీఆర్ఎస్ ను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. తాము ఎలాంటి తప్పు చేయలేదని చెప్పిన హరీశ్ రావు రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు ఫార్ములా-ఈ రేస్ నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. తాము తప్పు చేశామంటున్నారు.. సభలో చర్చించి అదేదో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తామ తప్పు చేయలేదు.. రాష్ట్ర కోసం చేశామని కేటీఆర్ చెప్పారని తెలిపారు. ఫార్ములా-ఈ రేస్ విషయంలో స్పష్టమైన హామీ ఇస్తే సహకరిస్తామన్నారు. అసెంబ్లీ నడిచేటప్పుడు ఎమ్మెల్యేపై ఫార్ములా ఈ- కార్ కేసు పెట్టారని విమర్శించారు. పెట్టింది అక్రమ కేసు కాకుంటే.. వెంటనే సభలో చర్చించాలని హరీశ్ రావు స్పీకర్ ను కోరారు.

## కిషన్ రెడ్డి సొంతూరిలోనే 100 ఎకరాల భూదన్ భూమి స్వాహా

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సొంతూరిలోనే 100 ఎకరాలు భూదాన్ భూమిని స్వాహా చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఫిర్యాదు చేస్తే కూడా పట్టించుకోలేదని ఆరోపించారు. ధరణి పోర్టల్ అద్భుతం అయితే సభకు వచ్చి ఎందుకు వివరించటం లేదని ప్రశ్నించారు. తాము తెచ్చే భూ భారతి లోపభూయిష్టం అయితే.. సభకు వచ్చి బహిర్గతం చేయాలి కదా అన్నారు.

## భూ భారతి బిల్లును ఆమోదించిన తెలంగాణ అసెంబ్లీ

భూ భారతి బిల్లు-2024ను తెలంగాణ శాసన సభ శుక్రవారం ఆమోదించింది. భూభారతి బిల్లును రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శాసనసభలో ప్రవేశపెట్టారు. ఈ కొత్త రెవెన్యూ చట్టం భూ సమస్యల నివారణకు

2



నగరనిజం

21 శనివారం,డిసెంబర్,2024

**మెయిన్ పేజీ తరువాయి**

దోహదపడుతుందని, ప్రస్తుతం అమల్లో ఉన్న ఆర్వోఆర్-2020 స్థానంలో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చినట్లు ఆయన స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో భూమి ప్రధాన జీవనాధారమని తెలిపిన మంత్రి పొంగులేటి ప్రజల్లో భూ పేదరికాన్ని దూరం చేసి ఆత్మగౌరవంతో జీవించేలా ఈ బిల్లు చేస్తుందన్నారు. మూజువాణి ఓటుతో భూ భారతి బిల్లును శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆమోదించారు. అనంతరం సభలో బీఆర్ఎస్ సభ్యులు ఆందోళనలు చేస్తున్న నేపథ్యంలో స్పీకర్ శాసనసభను రేపటికి వాయిదా వేశారు.

## ఇరుముడి అయ్యప్ప స్వాములకు కోట రామిరెడ్డి నిర్మలమ్మ, కోట సుజాత ప్రభాకర్ రెడ్డి, దంపతులు ఆధ్వర్యంలో

# ఘనంగా అన్నదాన కార్యక్రమం







అబ్దుల్లాపూర్‌మెట్, డిసెంబర్, 20,(నగరనిజం): నగరనిజం: అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని పిగ్లి పురం గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ అయ్యప్ప స్వామి ఇరుముడి పూజ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. అయ్యప్ప స్వాములకు అన్నదాత ప్రభులుగా కోట రామిరెడ్డి నిర్మలమ్మ,కోట సుజాత ప్రభాకర్ రెడ్డి, దంపతులు ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వాములు మాట్లాడుతూ....41రోజుల కటోర నియమ నిష్ఠలతో అయ్యప్ప స్వాముల దీక్ష చేసి శుక్రవారం నాడు ఇరుముడి కట్టుకొని శబరిమలైకి బయలుదేరుతున్నారు. అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమంలో భాగంగా అన్నదాత ప్రభువైన కోట రామిరెడ్డి నిర్మలమ్మ, కోట ప్రభాకర్ రెడ్డి సుజాత దంపతులుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కోట ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... 41 రోజుల అయ్యప్ప స్వాములు దీక్ష చేసుకొని ఇరుముడి కట్టుకొని అయ్యప్ప స్వామి దర్శనానికి బయలుదేరుతున్నారు. ఈ సందర్భంగా పిగ్లిపురం గ్రామంలో అయ్యప్ప భక్తులకు వాళ్లను సాగనంపడానికి వాళ్ళ బంధువులు ప్రతి ఒక్కరు వచ్చి ఇక్కడ సన్నిధానంలో ఇరుముడి చూసుకొని పంపడం జరుగుతుంది. ఈ సందర్భంగా మేము అన్నదానం చేయడం మాకు చాలా సంతోషంగా ఉందని, అదేవిధంగా అయ్యప్ప స్వాములు 41 రోజులు దీక్ష చేసి ఎంతో నియమ నిష్ఠలతోటి అయ్యప్ప శబరిమలై దర్శనానికి వెళుతున్నారు.కాబట్టి వాళ్ళని దేవుడు చల్లగా చూడాలని, పిగ్లీపురం గ్రామమును అయ్యప్ప స్వామి చల్లగా చూడాలని, అయ్యప్ప స్వాములు , సివిల్ స్వాములు దాదాపుగా 500 మంది వరకు వచ్చారని వారికి ఇబ్బంది కలగకుండా అన్నదానం ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి మోహన్ రెడ్డి , సన్నిధానం గురుస్వామి హనుమంతు యాదవ్, ప్రధాన గురు స్వాములు, గురు స్వాములు, ఘంటస్వాములు, కత్తి స్వాములు, కన్నె స్వాములు, గధ స్వాములు, సివిల్ స్వాములు ,మహిళలు, గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, పిల్లలు ,యువకులు , యువతలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు










నారాయణపేట,డిసెంబర్,20 (నగర నిజం ):నారాయణపేట జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీల ముగింపు వేడుకలలో పాల్గొన్న జిల్లా యువజన క్రీడా అధికారి వెంకటేష్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు దత్తురావు.ఈ సందర్భంగా దత్తురావు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతి సంవత్సరం క్రీడలు నిర్వహించాలి వాటి వల్ల విద్యార్థులు చురుకుగా ఉంటారని తర్వాత క్రీడాకారుడు అనేవాడు గడిచిపోయినా వాటిని మరిచి వచ్చే భవిష్యత్ గురుంచి ఆలోచించాలి అని అన్నారు.జిల్లా యువజన క్రీడా అధికారి వెంకటేష్ శెట్టి మాట్లాడుతూ నేడు జిల్లా సీఎం కప్ పోటీలు విజయవంతం కావడానికి జిల్లాలో పనిచేస్తున్న పిడి,పి ఈ టి ల కృషి ఉందని అలాగే ప్రతి సంవత్సరం కూడా సీఎం కప్ క్రీడాపోటీలు నిర్వహించడం జరుగుతుంది అని వాటికి గ్రామస్థాయి లో రిజిస్ట్రేషన్ లు చేసుకోవాలని కోరారు. నేడు చివరిరోజు అథ్లెటిక్ పోటీలు నిర్వహించడం జరిగింది ఈ పోటీలో పాల్గొని విజయం సాధించిన వారికి మెడల్స్ ను బహుకరించడం జరిగింది.నేటి ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రెటరీ నర్సిములు, పిడి లు రమణ,సాయినాథ్,రామకృష్ణ రెడ్డి,అనంతసేన, బాలరాజ్, ఆంజనేయులు,శ్రీధర్, శేఖర్,రాజశేఖర్,పారిజాత,అక్తర్ పాషా,పర్వీన్ పి ఈ టి లు కృష్ణవేణి, స్వప్న,రాజేష్,మంజుల,సవిత ఖేలో ఇండియా కోచ్ హారిక లు పాల్గొన్నారు.




# శబరికి తరలి వెళ్లిన అయ్యప్ప స్వామి భక్తులు





**నారాయణపేట ఆర్ డిసెంబర్, 20 (నగర నిజం): నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి భక్తులు ఇరుముడి తరలించి ప్రత్యేక పూజ అనంతరం శుక్రవారం నాడు పలు వాహనాల్లో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.**

# మద్యం సేవించి వాహనాలు నడపరాదు

- **పేట ఏఎస్ఐ ఆంజనేయులు.**





నారాయణపేట, డిసెంబర్ 20, ( నగర నిజం ):నారాయణపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ప్రధాన రహదారిపై నారాయణపేట పోలీసుల ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఎస్ఐ ఆంజనేయులు మాట్లాడుతూ... వాహనదారులు మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని కార్ల అద్దలకు బ్లాక్ ఫిలిం ఉపయోగించరాదని ఎవరైనా కార్ అద్దాలకు బ్లాక్ ఫిలిం ఉపయోగిస్తే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. వాహనదాలకు సూచించారు. వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కొన్ని సూచనలు చేశారు. అవి.1)డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదు.2)వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించవలెను.3) వాహనదారులు రోడ్డుపై వాహనాలను పార్కు చేయరాదు.4)టూ వీలర్స్ పై ఇద్దరకు మించి ప్రయాణించరాదు.5)ఆటోలలో ఎక్కువ మంది పిల్లలను మరియు కూలీలను ఎక్కించుకోరాదు. ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంతవరకే ప్యాసింజర్ ఎక్కించుకోవాలి.6)డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్ మాట్లాడరాదు.7)రేస్ డ్రైవింగ్ చేయరాదు. పరిమిత వేగంలో వాహనాలు నడపాలి. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని కోరారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై రేవతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



- **మహేశ్వరం విద్యుత్ అధికారి ఏఈ చక్రపాణి**

మహేశ్వరం డిసెంబర్ 20 (నగరనిజం) :పలు ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మహేశ్వరం విద్యుత్ అధికారి ఏ ఈ చక్రపాణి ఒక ప్రకటనలో తెలిపారు, విద్యుత్ సబ్ స్టేషన్ లలో మరమ్మతుల కారణంగా తుక్కుగూడ సర్దార్ నగర్ బాసొగూడ ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు, రావిరాల కళాజ్యోతి విజయ డైరీ కొంగరకలాన్ ప్రాంతాల్లో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు అంతరాయం ఏర్పడుతుందన్నారు, సాయంత్రం నాలుగు గంటల నుండి 5 గంటల వరకు హార్డ్వేర్ పార్క్ ప్రాంతంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు, కావున విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సంస్థకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# అంబేడ్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

- **కందుకూరు మండల కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ఎం డి అఫ్జల్ బేగ్**



మహేశ్వరం డిసెంబర్ 20 (నగరనిజం) :భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని కందుకూరు మండల్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ఎండి అఫ్జల్ బేగ్ పేర్కొన్నారు, రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల కేంద్రంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి పిలుపుమేరకు ఆయన పలువురుతో కలిసి శాంతియుతంగా అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా కేంద్ర హోం శాఖ మంత్రిగా పదవిని అనుభవించుకుంటూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం అత్యంత బాధాకరమన్నారు, రాజ్యాంగంతోపాటు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను గౌరవిస్తూ ముందుకెళ్లాలన్నారు, లేదంటే ప్రజలే అమిత్ షాకు తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వరికుప్పల బాబు ఎగ్గిడి జగదీష్ కందుకూరు గ్రామ శాఖ అధ్యక్షులు గాదె కుమార్ నేదునూరు గ్రామ శాఖ అధ్యక్షులు బొర్ర సురేష్ జైత్వారం యూత్ అధ్యక్షులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగా నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ను అవమానించిన కేంద్ర హెూం మంత్రి అమిత్‌షాను వెంటనే బర్తరాఫ్ చేయాలి

- **భూపాల్ సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు**



నారాయణపేట,డిసెంబర్ 20, (నగర నిజం ): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానపరిచే పద్ధతిలో పార్లమెంట్లో మాట్లాడిన కేంద్ర హెూమ్ మినిస్టర్ అమిత్ షా వెంటనే బర్త రాఫ్ చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ డిమాండ్ చేశారు.సిఐటియు ,వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, ఎస్ఎఫ్ఐ తదితర సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం రోజు నారాయణపేట జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్లె కార్డులు నిరసన వ్యక్తం చేశారు.నిరసన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రపంచంలోనే అతి ఉన్నతమైన ,అతి పెద్ద రాజ్యాంగము భారతదేశానికి అందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు ప్రతిపక్షాలు ఉచ్చరిస్తే కేంద్ర హెూమ్ మినిస్టర్ అమిత్ షా సహించలేకపోతున్నారని, అంబేద్కర్ పేరు విని సహనం కోల్పోతున్నారని ,అందుకే అంబేద్కర్ పేరు బదులు దేవుడు పేరు జపిస్తే బాగుంటుందని అంటున్నారని అన్నారు. బిజెపి నాయకత్వంలోని ఎన్ డి ఎ పరిపాలనలో భారత రాజ్యాంగానికి లౌకిక ప్రజాస్వామ్యానికి ముప్పు ఉందన్నారు.భారత రాజ్యాంగాన్ని మార్చి అసమానతలతో కూడుకున్న మను ధర్మశాస్త్ర సమానుతలతో కూడుకున్న మను ధర్మ శాస్త్రాన్ని పున ప్రతిష్టించాలని ప్రయత్నం జరుగుతున్నదని విమర్శించారు .ఈ నిరసన కార్యక్రమానికి సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్ జిల్లా అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలప్ప, గోపాల్ , రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ ,గుండెగారి దస్తప్ప,మహేష్ కుమార్ గౌడ్ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పవన్ ,భాను తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ఫార్ములా ఈ రేస్ పై కాంగ్రెస్ పార్టీకి ధైర్యం ఉంటే శాసనసభ సమావేశాలలో చర్చ పెట్టాలనీ డిమాండ్...

- ఫార్ములా ఈ రేస్ ను కేటీఆర్ తీసుకొచ్చారని కుట్రపూరితంగా దాన్ని రద్దు చేశారు
- మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి...






(హావేళ్ళి ఘణపూర్ మండలం// మెదక్ నగర నిజం ప్రతినిధి) నవంబర్ 20. ఫార్ములా ఈ రేస్ లో ప్రపంచ దేశాలు పోటీపడ్డ కేటీఆర్ తనకున్న చాకచక్యంతో ఫార్ములా ఈ రేసును హైదరాబాద్ కు తీసుకొచ్చి హైదరాబాద్ ఇమేజ్ పెంచారనీ మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు.కేటీఆర్ అక్రమ కేసు నమోదు నిరసిస్తూ మెదక్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అకిరెడ్డి. కృష్ణ రెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ. ఆంజనేయులు,బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫార్ములా ఈ రేసులో ఎలాంటి అవినీతి జరగకున్న కేటీఆర్ ను అక్రమ అరెస్టు చేయాలని ప్రభుత్వం చూస్తుందని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.2023 ఫిబ్రవరిలో మొదటిసారి ఫార్ములా ఈ రేసును హైదరాబాదులో నిర్వహించడం ద్వారా రాష్ట్రానికి 700 కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందన్నారు. అలాగే హైదరాబాద్ కు ఎలక్ట్రిక్ వాహనాల సంస్థలు కూడా వచ్చాయన్నారు.గ్రీన్ కో సంస్థ మరియు కొంతమంది ప్రైవేట్ వ్యక్తులకు ఫార్ములా ఈ రేస్ కోసం గత ప్రభుత్వం సహకరించిందన్నారు.స్వయం ప్రతిపత్తి గల హెచ్ఎండిఏ ద్వారా గ్రీన్ కో సంస్థ వారికి బ్యాంకు ద్వారా డబ్బులు కేటాయించడం జరిగిందని ఒక్క పైసా కూడా పక్కదారి పట్టలేదన్నారు. ఫార్ములా ఈ రేస్ వల్ల ఎలక్ట్రిక్ వాహనాలు తయారు చేసే సంస్థలు హైదరాబాద్ నగరానికి రావడం వల్ల పెట్టుబడులు పెరిగి లక్షల సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. పర్యావరణాన్ని కూడా పరిరక్షించడం జరిగిందన్నారు..వేల కోట్ల రూపాయలు తీసుకొచ్చిన ఫార్ములా ఈ రేసును కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదట ఆమోదం తెలిపిన తర్వాత దాన్ని రద్దు చేశారన్నారు..ఎలాంటి అన్యాయానికి అవినీతికి తావు లేకుండా ఫార్ములా ఈ రైస్ వల్ల రాష్ట్ర ప్రతిష్ట పెంచడం జరిగిందని అన్నారు.అధికార పార్టీకి ధైర్యం ఉంటే నిండు అసెంబ్లీ సాక్షిగా ఫార్ములా ఈ రేస్ పై చర్చ పెట్టాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఫార్ములా ఈ రేస్ కేటీఆర్ తీసుకొచ్చారని కుట్రపూరితంగా దాన్ని రద్దు చేశారని ఆరోపించారు.. కెసిఆర్ గారి చరిత్రను రాష్ట్ర చరిత్రను రూపుమాపాలన తరహాలో రేవంత్ రెడ్డి పరిపాలనకొనసాగుతుందన్నారు. రాష్ట్రానికి హైడ్రా తీసుకొచ్చి నిరుపేదల ఇండ్లు కూల్చి హైదరాబాద్ నగరానికి పెట్టుబడుల రాకుండా చేసింది కాంగ్రెస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు. లగచర్ల ఘటనలో నిరుపేదలైన రైతులకు బేడీలు వేసింది కాంగ్రెస్ పార్టీయే అన్నారు.మంత్రులంతా దావోస్ పోయినప్పుడు హైదరాబాద్ ఇమేజ్ ని పెంచుతామని చెప్పి ఇప్పుడు ఫార్ములా ఈ రేసును రద్దు చేయడంలో హైదరాబాద్ అభివృద్ధికి అడ్డుపడటమే అన్నారు.ఆదానీ తో ఉన్న ఫ్రెండ్షిప్ ని దారి మళ్ళించడం కోసం జరిగిన కుట్ర అన్నారు.. ఫార్ములా ఈ రేస్ కు బ్యాంకు ద్వారా జరిగిన లావా దేవీలకు ఏసీబీ అప్ప చెప్పడం ఏంటి అని ఆమె ప్రశ్నించారు.ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,మెదక్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కౌన్సిలర్ అకిరెడ్డి. కృష్ణారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ పట్టణ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ల.ఆంజనేయులు, కో కన్వీనర్ లు.లింగ రెడ్డి, కృష్ణ గౌడ్,మున్సిపల్ కౌన్సిలర్ లు కొట్టాల. విశ్వం, వంజరి.జయరాజు, శంకరంపేట్ ఆర్ మండల పార్టీ అధ్యక్షులు పట్లోరి. రాజు, నాయకులు మోచి. కిషన్, లక్ష్మీనారాయణ, సుఫీ, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# కుదేలైన రియల్ రంగం.....

## ఆందోళనలో నిరుద్యోగ యువత

- ఆగమ్య గోచరంగా తయారైన రియల్ వ్యాపారుల పరిస్థితి
- రియల్ రంగం అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించాలంటున్న నిరుద్యోగులు







రాజేంద్రనగర్, డిసెంబర్ 20(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ సహా చాలా ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం కుదేలయింది.రియల్ వ్యాపారం పట్టాలెక్కకపోవడం వల్ల దీని ప్రభావం మిగతా అన్ని పడింది. దీంతో చిన్నా,చితకా వ్యాపారాలు చేసుకుంటూ బతుకు బండిని లాగుతూ వస్తున్న నిరుద్యోగ యువత బతుకు బండి కి దారి కానరాక తలలు పట్టుకుంటున్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం గద్దె దిగిపోయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి ఏడాది కాలం గడుస్తున్నా రియల్ ఎస్టేట్ వ్యాపారం పరిస్థితి ముందు చూస్తే నుయ్యి.... వెనుక చూస్తే గొయ్యిలా తయారైంది. రియల్ ఎస్టేట్ వ్యాపారం... అటు ప్రభుత్వానికే కాకుండా ఇటు రియల్ వ్యాపారులతో పాటు నిరుద్యోగ యువతకు బంగారు బాతుగా చెప్పాలి. రియల్ ఎస్టేట్ వ్యాపారం సజావుగా సాగితే దీని ప్రభావం మిగతా చాలా వ్యాపారాలపై పడుతుంది. దీనివల్ల భూముల క్రయవిక్రయాలతో పాటు నిర్మాణరంగం ఎంతగానో వృద్ధిని సాధిస్తుంది. తద్వారా లక్షలాది మంది నిరుద్యోగ యువత జీవనోపాధిని పొందుతారు. రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ వద్ద 2005 లో రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి బీజం పడ్డాక రంగారెడ్డి జిల్లా తో పాటు సమీప జిల్లాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం పరుగులు పెట్టింది. దీనికి తోడు శంషాబాద్ విమానాశ్రయాన్ని కలుపుతూ హైదరాబాద్ చుట్టూ 165 కిలోమీటర్ల మేర చేపట్టిన జవహర్ లాల్ నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డు హైదరాబాద్ కు ఒక మణిహారంగా నిలిచిపోయింది. దీంతో భూముల ధరలకు ఒక్కసారిగా రెక్కలు వచ్చాయి. శంషాబాద్ వద్ద అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పడక ముందు ఎకరా భూమి 30, 40 వేలకు అమ్ముడు పోగా ప్రస్తుతం అది కోట్లల్లో చేరింది. అయితే జంట జలాశయాలైన హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ పరిరక్షణ కోసం శంషాబాద్ తో పాటు రంగారెడ్డి జిల్లాలోని 84 గ్రామాలను ప్రభుత్వం జీవో 111 పరిధిలోకి చేర్చడంతో ఇక్కడి రైతుల పరిస్థితి అమ్మబోతే అడవి... కొనబోతే కొరివిలా తయారైంది. శంషాబాద్ వద్ద విమానాశ్రయం ఏర్పాటు అయ్యాక పొరుగు జిల్లాల్లో భూముల ధరలు అమాంతం పెరిగిపోయినప్పటికీ జీవో 111 కారణంగా ఈ ప్రాంత రైతులు అడ్డీకి పావు సేరు అన్న చందంగా తమ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అమ్ముకున్నారు. మరోవైపు రైతుల వద్ద నుండి భూములు కొనుగోలు చేసిన రియల్ వ్యాపారులు జీవో నిబంధనలను పక్కన పెట్టి ఎంచక్కా తమ వ్యాపారాలు కొనసాగించి లాభాలు గడించారు. అయితే ఉన్నత చదువులు చదివినా ఉద్యోగాలు లభించని కారణంగా ఈ ప్రాంతంలోని నిరుద్యోగ యువత భూముల క్రయవిక్రయాల్లో పాలు పంచుకుంటూ జీవనోపాధి పొందుతూ వస్తున్నారు. దీనివల్ల రిజిస్ట్రేషన్ల రూపంలో ప్రభుత్వ ఖజానాకు భారీగానే ఆదాయం సమకూరింది.

### ఎన్నికల మంత్రంగా మారిన జీవో 111

ఇదిలా ఉండగా జీవో 111 నిబంధనల ఎత్తివేత హామీ అన్ని రాజకీయ పార్టీలకు ఎన్నికల ప్రచార అస్త్రంగా మారింది. ఈ తరుణంలో రాష్ట్రంలోకేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తూతూ మంత్రంగా జీవో ట్రిబుల్ వన్ నిబంధనలను ఎత్తివేస్తున్నట్లు ప్రకటించింది. దీంతో శంషాబాద్ తో పాటు రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా భూముల ధరలకు మరోసారి రెక్కలొచ్చాయి. జీవో ట్రిబుల్ 111 నిబంధనలను ఎత్తివేస్తే తమ భూముల ధరలకు మంచి ధర వస్తుందని ఇక్కడి రైతులు ఆశించారు. అయితే జీవో 111 నిబంధనలకు సంబంధించి న్యాయపరమైన చిక్కులు అడ్డు రావడంతో నిబంధనల ఎత్తివేత ఎన్నికల నినాదంగానే మిగిలిపోయింది.దీంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం మందగిస్తూ వచ్చింది. అయితే ఏడాది క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఊపందుకుంటుందని అందరూ భావించారు. అయితే ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్నా రియల్ ఎస్టేట్ వ్యాపారం పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారయింది.రియల్ రంగం కుదేలవ్వడంతో ఇన్నాళ్లు ఈ రంగంపై ఆధారపడి బతుకు బండి లాగుతూ వస్తున్న నిరుద్యోగ యువత ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వాలు మారినా తమ తలరాతలు మారడం లేదంటూ నిరుద్యోగులు వాపోతున్నారు. మరోవైపు రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని నమ్ముకుని అప్పులు చేసి పెట్టుబడులు పెట్టిన చాలామంది పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారైంది.అప్పులకు వడ్డీలు కట్టలేక....కొనుగోలు చేసిన భూములు అమ్ముడుపోక సతమతమవుతున్నారు.

### తలలు పట్టుకుంటున్న అన్నదాతలు

మరోవైపు రైతుల పరిస్థితి మరీ దయనీయంగా తయారైంది. ఇంట్లో ఎదిగిన కూతురు పెళ్లి చేయాలంటే ఎంతో కొంత భూమి అమ్మక తప్పని పరిస్థితి. అయితే రియల్ ఎస్టేట్ వ్యాపారం చతికిల పడడంతో భూములు కొనేవారు లేక, ఎదిగిన పిల్లల పెళ్లిళు చేయలేక నిరుపేద రైతులు లబోదిబోమంటున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి రియల్ రంగం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పారదర్శకంగా జరగాలి

- ఎంపికలో ఎంటువంటి రాజకీయ జోక్యం లేకుండా చూడాలి
- అర్హులకు రేషన్ కార్డులు, పించన్లు మంజూరు చేయాలి
- కొత్తపల్లి తాజా మాజీ సర్పంచ్ ఎండీ హాబీబుద్దీన్



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 20 ( నగరనిజం ) : ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పారదర్శకంగా జరగాలని కొత్తపల్లి తాజా మాజీ సర్పంచ్ ఎండీ హాబీబుద్దీన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లను కేటాయించి నిరుపేదలను ఆదుకోవాలన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ...అర్హులైన పేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. ప్రభుత్వం ఇండ్లు ఇస్తుందని గ్రామాల్లోని పేదలు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారని అన్నారు. గ్రామాల్లో అధికారులు సర్వేలు నిర్వహిస్తున్నారని, ఇందిరమ్మ కమిటీలను కూడా గ్రామాల్లో వేశారన్నారు. అందులో నిజమైన లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని ఆయన కోరారు. ఇండ్లు లేక ఇరుకు గదుల్లో జీవనం సాగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి వారిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంటి స్థలం సైతం కేటాహించి, ఇండ్లు నిర్మించి ఇస్తే నిరుపేదలను అదుకున్నవారవుతారని తెలిపారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై గ్రామాల్లో పేదలు ఎన్నో ఆశలు పెట్టుకొని జీవనం సాగిస్తున్నారన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. అధికారులు, రాజకీయ ఒత్తిడులకు గురి కాకుండా నిజమైన అబ్దిదారులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో రాజకీయాలకు అతీతంగా జరగాలని కోరారు. అర్హులైన వారికి ఇందిరమ్మ మంజూరు చేసి రూ.5 లక్షలతో నిర్మించి ఇవ్వాలన్నారు. రైతు పండించిన ప్రతి పంటకు బోనస్ ఇవ్వాలన్నారు. మిగిలి ఉన్న రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను పకడ్బందీగా అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మరికల్ మండల తాసిల్దార్ మహమ్మద్ జమీల్‌కు ఘన సన్మానం



నారాయణపేట, డిసెంబర్ 20,( నగర నిజం ): నారాయణపేట జిల్లా మరికల్ మండల తాసిల్దార్ మహమ్మద్ జమీల్ యువజన సంఘాల ఆధ్వర్యంలో శాలువలు పూలమాలతో ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మరికల్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ శివకుమార్, పలు సంఘాల నాయకులు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడపడుచుల వివాహాలకు అండగా ఉంటాం

- మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్
- నరసింహ కూతురు వివాహనికి క్వింటాల్ బియ్యం అందజేత



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 20 (నగరనిజం) : ఆడపడుచుల వివాహాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్ అన్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని పెత్తుల్ల గ్రామానికి చెందిన బోడ నరసింహ కూతురి వివాహానికి గ్రామ కాంగ్రెస్ నాయకులు క్వింటాల్ బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ...గ్రామంలో విద్య కోసం, ఉపాధి కోసం ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న కుటుంబాలకు కాంగ్రెస్ అండగా ఉంటుందని తెలిపారు. ఆడపడుచుల వివాహాలకు తల్లిదండ్రులకు భారం కాకూడదనే ఉద్దేశంతోనే తమకు తోచిన సాయం అందజేస్తున్నట్లు తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం పెద్ద ఎత్తున కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఆపదలో ఉన్నవారికి కాంగ్రెస్ అండగా ఉంటుందని తెలిపారు. కష్టాల్లో ఉన్న పేదలకు కాంగ్రెస్ పార్టీ తరఫున సహాయ,సహకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం బోడ నరసింహ కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బోడ మహేందర్, మైసయ్య, అచ్చన శివ, కోడూరి మహేష్, తేజ, నరసింహ, రమేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలి

- రూ.1500 కోట్లు చెల్లించాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి
- మాజీ సర్పంచుల గొంతు నొక్కే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు
- పెండింగ్ బిల్లులు చెల్లించే వరకు పోరాటం ఆపే ప్రసక్తే లేదు
- ఆత్మహత్య చేసుకున్న మాజీ సర్పంచుల కుటుంబాలను ఆదుకోవాలి
- దండుమైలారం తాజా మాజీ సర్పంచ్ రావణమోని మల్లీశ్వరి జంగయ్య



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 20 ( నగరనిజం) : పెండింగులో ఉన్న రూ.1500 కోట్ల రూపాయల బిల్లులను వెంటనే విడుదల చేయాలని దండుమైలారం తాజా మాజీ సర్పంచ్ రావణమోని మల్లీశ్వరి జంగయ్య ముదిరాజ్ డిమాండ్ చేశారు. సర్పంచుల పెండింగ్ బిల్లుల చెల్లింపులో ప్రభుత్వం జాప్యం వహించోద్దని అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ...కరోనా కష్టకాలంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టి, దేశంలోనే తెలంగాణ పల్లెలకు గుర్తింపు తెచ్చిన సర్పంచుల పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అసెంబ్లీలో నిలదీసిన ఎమ్మెల్యే హరీష్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాలలో అనేక అభివృద్ధి పనులు చేసి దేశంలోనే ఆదర్శవంతమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఆ అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులు అడిగితే అక్రమ అరెస్టులు, గృహ నిర్బంధాలు చేయడం హేయమైన చర్య అన్నారు. పెండింగ్ బిల్లులు ఏడాది కాలంగా అడుగుతున్న ఇప్పటివరకు చెల్లించకపోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆయా గ్రామాలలో సర్పంచులు చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన రూ.1500 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సర్పంచులు సకాలంలో అప్పులు చేసి మరీ అభివృద్ధి పనులను చేపడితే ఇప్పటివరకు చెల్లించకపోవడం సిగ్గు చేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలంలో కనీసం సర్పంచుల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. మాజీ సర్పంచులు అప్పులు చేసి మిత్తి కట్టలేక ఆత్మహత్యలు చేసుకున్న దుస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు. అప్పులు చేసి గ్రామాలలో అభివృద్ధి పనులు చేస్తే ఇపుడు ఆ అప్పులు తీర్చలేక, చేసిన పనులకు బిల్లులు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. బిల్లులు అందక ఆత్మహత్యలు చేసుకున్న సర్పంచుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# సీఎం సారూ... రియల్ రంగంపై దృష్టి సారించరూ - కర్ణకోటి ఈశ్వర్ జీ

- రియల్ రంగాన్ని గాడిన పెట్టాలని మొర
- రియల్ వ్యాపారాలు లేక నిరుద్యోగ యువత ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొందని ఆవేదన



రాజేంద్రనగర్, డిసెంబర్ 20(నగరనిజం ప్రతినిధి):నిరుద్యోగ యువత కష్టాలను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని శంషాబాద్ మండల్ ఆరెకటిక సంఘం నేత కర్ణకోటి ఈశ్వర్ జీ విజ్ఞప్తి చేశారు. గడిచిన కొంతకాలంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం కుదేలవడంతో ఈ రంగంలో పెట్టుబడులు పెట్టిన ఎందరో నిరుద్యోగ యువత ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి దాపురించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జీవో ట్రిబుల్ వన్ నిబంధనల కారణంగా శంషాబాద్ తో పాటు రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ వ్యాపారాలు కుదేలయ్యాయని కర్ణకోటి ఈశ్వర్ జీ వాపోయారు. జీవో ట్రిబుల్ వన్ నిబంధనలు శంషాబాద్ ప్రాంత రైతులకు శాపంగా మారాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీని కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వాపోయారు. మరోవైపు శంషాబాద్ వద్ద అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు అయ్యాక కాస్తో కూస్తో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు నడవడంతో ఎందరో నిరుద్యోగ యువత అప్పులు చేసి ఈ రంగంలో పెట్టుబడులు పెట్టారని చెప్పారు. అయితే గడిచిన కొంతకాలంగా రియల్ ఎస్టేట్ వ్యాపారాలు పూర్తిగా తగ్గిపోవడంతో పెట్టుబడులు పెట్టిన నిరుద్యోగ యువత పరిస్థితి భయానకంగా తయారైందని కర్ణకోటి ఈశ్వర్ జీ ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాలు లేని కారణంగా చాలామంది యువకులు బతుకుదెరువు కోసంరియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని నమ్ముకుని అప్పులు చేసి పెట్టుబడులు పెట్టారన్నారు. అయితే రియల్ ఎస్టేట్ వ్యాపారాలు మందగించడంతో చేసిన అప్పులు తీర్చలేక, పెట్టుబడులు పెట్టిన భూములు అమ్ముడు పోక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి దాపురించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందుతుందని చాలామంది ఆశతో ఉన్నారని వాపోయారు. అసలే ట్రిబుల్ వన్ జీవో ఆపై వ్యాపారాలు లేక పరిస్థితి దారుణంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాల పై ఆశలు వదులుకొని చాలామంది నిరుద్యోగ యువకులు రియల్ ఎస్టేట్ రంగంలో దిగారని కర్ణకోటీ ఈశ్వర్ జీ పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారాలు నడవని కారణంగా దీని ప్రభావం ఇతర అన్ని వ్యాపారాలపై పడిందని వాపోయారు. మరోవైపు రియల్ ఎస్టేట్ వ్యాపారాలు ముందుకు సాగకపోవడంతో తమ ఇంట్లో పెళ్లీడుకు వచ్చిన ఆడపిల్లల పెళ్లిళ్లు చేయడానికి నిరుపేదలు అనేక ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నారని కర్ణ కోటేశ్వర్ జీ ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఉన్న కాస్తో కూస్తో పొలం అమ్మి పెళ్లిళ్లు చేద్దాం అంటే భూములు కొనే నాథుడు కరువయ్యారని నిరుపేద రైతులు కన్నీరు పెడుతున్నారని ఆయన వాపోయారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే జోక్యం చేసుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని పరుగులు పెట్టించాలని కర్ణకోటి ఈశ్వర్ జీ విజ్ఞప్తి చేశారు.

# కౌకుంట్లలో వైభవంగా జరిగిన హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ

- అధిక సంఖ్యలో దేవరకద్ర,కౌకుంట్ల మండలాలకు చెందిన అయ్యప్ప స్వాములు





డిసెంబర్ 20,(నగరనిజం ప్రతినిధి) మహబూబ్ నగర్ జిల్లా కౌకుంట్ల మండలంలోని కురుమూర్తి కన్య స్వామి ఇంటి దగ్గర అయ్యప్ప స్వామి పడిపూజ వైభవంగా జరిగింది. ఈ పూజ కార్యక్రమం దేవరకద్ర మున్సిపాలిటీ కి చెందిన చెందిన గురువులు శ్రీ కరణం రాజు గురుస్వామి వారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకం లాంటి పూజలు చేశారు. జరిగింది. ఈ కార్యక్రమంలో దేవరకద్ర,కౌకుంట్ల మండలాలకు చెందిన అయ్యప్ప స్వాములు అధిక సంఖ్య లో పాల్గొన్నారు. పూజ అనంతరం అయ్యప్ప స్వాములకు భక్తులకు అన్న ప్రసాదం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరణం రాజు గురు స్వామి,బాలరాజు గురుస్వామి,బుచ్చన్న స్వామి,మహేష్ గురు స్వామి,రమణ గురుస్వామి, హనుమంతు గురు స్వామి, శ్రీనివాస్ స్వామి,నరేష్ స్వామి, శాంతి గురు స్వామి,చందు స్వామి మరియు కౌకుంట్ల మండలానికి చెందిన పెద్దలు,మహిళాలు,యువకులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటరమణ పబ్లిక్ స్కూల్ విద్యార్థిని వృషు "పోటీల్లో ఇప్పల దీక్షిత ఎంపికైన సందర్భంగా ఘనంగా పూలమాల శాలువలతో సన్మానించిన కొత్తూరు మున్సిపాలిటీ కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్



షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 20 నగర నిజం రంగారెడ్డి జిల్లా స్థాయి "వృషు" కుంగ్ ఫు పోటీల్లో ఎంపికైన శ్రీ వెంకటరమణ పబ్లిక్ స్కూల్ విద్యార్థి ఇప్పల దీక్షిత ను కొత్తూరు మున్సిపాలిటీ ఆరవ వార్డు కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్, శ్రీ వెంకటరమణ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ " వివి రెడ్డి" స్కూల్ ఉపాధ్యాయులు కలిసి శుక్రవారం పూలమాల శాలువలతో ఇప్పల దీక్షిత ను సన్మానించి అభినందించారు. ఈనెల 21వ తేదీ సీఎం కప్ రంగారెడ్డి డిస్ట్రిక్ట్ చాంపియన్షిప్ 2024 నిర్వహించనున్నారు. ఈగల్ కుంగ్ ఫు మార్షల్ ఆర్ట్స్ అకాడమీ, మాస్టర్ హాజీ ను గౌరవంగా శాలువాతో సన్మానించి అభినందించారు . ఈ సందర్భంగా వీరమోని దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ "వృషు "కుంగ్ ఫు వలన మంచి క్రమశిక్షణ ఏర్పడుతుందని తమ స్వయ రక్షణకు, "వృషు "కుంగ్ ఫు ఆత్మరక్షణకు అవసరమన్నారు. కుంగ్ ఫు మాస్టర్లు అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రంగాపూర్ గ్రామంలో ఇందిరమ్మా ఇళ్ల సర్వేను పరిశీలిస్తున్న ఎంపీఓ తేజ సింగ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రవీందర్ గౌడ్



షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 20 నగర నిజం నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామాల్లో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను శుక్రవారం మండల ఎంపీఓ, గ్రామ స్పెషల్ ఆఫీసర్ తేజ సింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీఓ మాట్లాడుతూ ఇందిరమ్మా ఇళ్ల పథకంలో భాగంగా గ్రామంలోని అర్హులైన ప్రజలకు లబ్ధి చేకూర్చేందుకు విల్లుగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరుపుతున్న మొబైల్ యాప్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ కు ఎంపీ ఓ సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నవపేట రవీందర్, విలేజ్ ప్రెసిడెంట్ జ్ఞానేశ్వర్, కల్వకుల్ శేఖర్, రాజేశ్వర్,చంద్రశేఖర్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకద్రను మున్సిపాలిటీగా ప్రకటించిన ప్రభుత్వం

- సీఎం రేవంత్ రెడ్డికి,దేవరకద్ర ఎమ్మెల్యే మసూదన్ రెడ్డికి ధన్యవాదాలు తెల్పిన కాంగ్రెస్ నాయకులు
- అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపే డిగ్రీ కాలేజ్,100 పడకల ఆసుపత్రి మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం






డిసెంబర్ 20,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మేజర్ గ్రామ పంచాయతీని మున్సిపాల్టీగా ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కి,దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి,దేవరకద్ర, చౌదర్పల్లి,బల్సుపల్లి,మినుగోనిపల్లి, గోప్లాపూర్ గ్రామ ప్రజల తరుపున ధన్యవాదాలు తెలుపుతూ దేవరకద్ర మండల కాంగ్రెస్ నాయకులు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న వ్యక్తి మధుసూదన్ రెడ్డి అని కొనియాడారు. అధేవిధంగా గెలిచినా సంవత్సరం కాలంలోనే దేవరకద్ర పట్టణకి డిగ్రీ కలశాల మరియు 100 పడకల ఆసుపత్రి మంజూరు మంజూరు చేసిన ఘనత కూడా ఎమ్మెల్యే జిఎంఆర్ కు దక్కుతుందన్నారు. అదే విధంగా గత ప్రభుత్వం అసమర్థ,అవినీతి, వల్ల నిలిచిపోయిన ఆర్ఓబి సర్విస్ రోడ్డును కుడా ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి గారి కృషితో అతిత్వరలో పనిలను పూర్తి చేతమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజల్ రెడ్డి,కొండా గోవర్ధన్ రెడ్డి,ఆది హన్మంతు రెడ్డి,కొండ అంజన్ కుమార్ రెడ్డి,ఫరూక్,ఎంబి రఘు,మున్నూరు బాలు,బొల్గం శ్రీను,గొల్ల శ్రీను,నర్వ శ్రీను,భీసునర్సిమారెడ్డి,కుర్వ గౌనిశ్రీను,గౌనికృష్ణయ్య,మినుగోనిపల్లి పురుషోత్తంరెడ్డి, బాలరెడ్డి, రాజశేఖర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పన్నులతో పేద ప్రజల నడ్డి విరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర

- వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న గ్రామాలను మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడం సిగ్గుచేటు
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 20 నగర నిజం ( ప్రతినిధి సాయిరాం ) పన్నులతో పేద ప్రజల నడ్డి విరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న గ్రామాలను మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడం సిగ్గుచేటని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నూతన మున్సిపాలిటీల ఏర్పాటులో భాగంగా సంగారెడ్డి జిల్లాలోని గుమ్మడిదల అనుబంధం గ్రామాలను నూతన మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడంపై బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న గ్రామాల ప్రజలను పన్నుల పేరుతో నిరుపేద ప్రజల నడ్డి విరిచేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి కుట్రలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుమ్మడిదల అనుబంధ గ్రామాలను మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడం కారణంగా.. ఉపాధి హామీ పనులు నిలిచిపోవడమే కాక రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని వాపోయారు. అంతేకాక పన్నులు తీవ్రస్థాయిలో పెరిగి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. దేశంలోనే వ్యవసాయ ఆదర్శ మండలంగా పేరు గాంచిన గుమ్మడిదల అనుబంద గ్రామాలను గ్రామాలుగానే కొనసాగించాలని డిమాండ్ చేశారు.

# అమ్మ వారికి బోనాలతో నిరసన తెలిపిన సమగ్ర శిక్ష ఉద్యోగులు





(హావేళ్ళి ఘణపూర్ మండలం// మెదక్ నగర నిజం ప్రతినిధి) నవంబర్ 20. సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రేడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతూ సమ్మెలో భాగంగా 11వ రోజు అమ్మవారికి బోనాలు తీసి నిరసన తెలుపడం జరిగింది. సమ్మె ఈ కార్యక్రమంలో యస్ యస్ ఎ ఉద్యోగుల మెదక్ జిల్లా అధ్యక్షుడు రాజు, కార్యదర్శి పాషా రాజశేఖర్ సంపత్ శ్రీనివాస్,శంషాద్దీన్, రమేష్, మంజుల,స్వరూప, రాణి, కవిత పాల్గొన్నారు.

# అమీత్ షా క్షమాపణ చెప్పే వరకు కాంగ్రెస్ పోరాటం ఆగదు

- అంబేద్కర్ రాజ్యాంగం అంటే ప్రజలకు ఓ ధైర్యం
- ప్రజలు ప్రశాంతంగా ఉన్నారంటే రాజ్యాంగ ఫలితమే
- అంబేద్కర్ రాజ్యాంగం వల్లనే మోడీ,అమిత్ షా పదవులు అనుభవిస్తున్నారు
- రాజ్యాంగం మార్చాలని బిజెపి ప్రయత్నాలు చేస్తోంది
- మండిపడ్డ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



హైదరాబాద్ డిసెంబర్ 20 (నగరనిజం న్యూస్ ): కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీకి చాలా తేడా ఉందని కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి తెలిపారు. దేవుడిని మొక్కినా రాహుల్ పబ్లిసిటీ చేసుకోరన్నారు. శుక్రవారం జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడారు. బిజెపి వాళ్లు దేవుడిని మొక్కి పబ్లిసిటీ కోసం వెంపర్లాడుతారని దుయ్యబట్టారు. అంబేద్కర్ రాజ్యాంగం అంటే ప్రజలకు ఓ ధైర్యం అని, ప్రజలు ప్రశాంతంగా ఉన్నారంటే రాజ్యాంగ ఫలితమేనని స్పష్టం చేశారు. అంబేద్కర్ రాజ్యాంగం వల్లనే మోడీ అయినా అమిత్ షా అయినా పదవులు అనుభవిస్తున్నారు రాజ్యాంగం మార్చాలని బిజెపి ప్రయత్నాలు చేస్తోందని మండిపడ్డారు. రాజ్యాంగ రక్షణకు రాహుల్ పోరాడుతున్నారని జగ్గారెడ్డి కొనియాడారు. అంబేద్కర్ కు రాజ్యాంగ నిర్మాణానికి ప్రోత్సహించింది ఇచ్చింది జవరహర్ లాల్ నెహ్రూ దాన్ని కాపాడడానికి అహర్నిశలు కృషి చేస్తున్నది నెహ్రూ ముని మనవడు రాహుల్ గాంధీరాజ్యాంగ పరిరక్షణకు పోరాటం చేస్తున్నారు దేశ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రాజకీయ కుట్ర చేసి రాహుల్ గాంధీనీ గత సంవస్తారం పార్లమెంట్ లో ఉండకుండా కుట్రలు చేశారన్నారు. ఇప్పుడు కూడా రాహుల్ గాంధీ నీ పార్లమెంట్ కి రాకుండా దాడి చేసి అడ్డుకుంటున్నారన్నారు. అయిన అంబేద్కర్ నీ అవమానించిన అమీత్ షా క్షమాపణ చెప్పే వరకు రాహుల్ గాంధీ పోరాటం ఆపదు రాహుల్ గాంధీ ఏ పిలుపు నిచ్చిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సిద్ధంగా ఉన్నారన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ప్రగతిశీల అభివృద్ధి చేరికకు చిహ్నాం లయన్స్ క్లబ్స్

**లయన్స్ 52వ ఐఎస్ఏఎంఈ ఫోరమ్ 2024 సదస్సును ప్రారంభించిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ**



హైదరాబాద్, డిసెంబర్ 20 (నగరనిజం ) మాదాపూర్‌లోని హెచ్‌ఐసిసిలో మూడు రోజుల పాటు జరిగే లయన్స్ 52వ ISAME ఫోరమ్ 2024 సదస్సును తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించారు.ఈ సందర్భంగా గవర్నర్ ప్రసంగిస్తూ లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రపంచంలోనే అతిపెద్ద సేవా సంస్థ అని అన్నారు. 15 దేశాలకు పైగా ప్రతినిధులతో హైదరాబాద్‌లో ఈ అంతర్జాతీయ సదస్సును నిర్వహించడం గర్వించదగ్గ విషయం. హైదరాబాద్, తరచుగా ముత్యాల నగరం అని పిలవబడుతుంది," ఇది గొప్ప చరిత్ర మరియు సంస్కృతి యొక్క నగరం మాత్రమే కాదు, ప్రగతిశీల అభివృద్ధి మరియు చేరికకు చిహ్నాం అని అన్నారు.ప్రపంచవ్యాప్తంగా దాదాపు 1.4 మిలియన్ల మంది సభ్యులతో 1917లో స్థాపించబడిన ఈ సంస్థ ప్రపంచ ఐక్యత మరియు సామూహిక కార్యాచరణ స్ఫూర్తికి ఉదాహరణ అని ఆయన అన్నారు.మన ప్రాచీన గ్రంథాలు "సేవా ధర్మః పరమగహనః, సుఖదుఃఖయోః సమః", అంటే "సేవ యొక్క కర్తవ్యం గాఢమైనది, సంతోషం మరియు దుఃఖం ఒకేలా ఉంటుంది." లయన్స్ ఈ సూత్రాన్ని మూర్తీభవించి, అచంచలమైన నిబద్ధత ద్వారా మానవాళిని ఉద్ధరించడానికి తమ ప్రయత్నాలను అంకితం చేస్తున్నాయని,ISAME ప్రాంతం, భారతదేశం, దక్షిణాసియా మరియు మధ్యప్రాచ్యాన్ని కలిగి ఉంది, 350,000 మంది సభ్యులతో లయన్స్ క్లబ్‌ల యొక్క అతిపెద్ద రీజియన్ . 2,70,000 మంది అంకితభావం కలిగిన పురుషులు మరియు మహిళలు వివిధ కారణాలపై చురుకుగా పోరాడుతూ భారతదేశం అతిపెద్ద సహకారిగా అగ్రస్థానంలో ఉందని గమనించడం హర్షణీయమని గవర్నర్ అన్నారు.సమాజంలో మహిళల పాత్రలను బలోపేతం చేసేందుకు ఉద్దేశించిన స్త్రీ శక్తి వంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు సాధికారత కల్పించడంపై లయన్స్ ప్రత్యేక దృష్టి సారించినందుకు నేను వారిని అభినందిస్తున్నాను. ఇది చాణక్యుడి కాలజ్ఞానాన్ని ప్రతిబింబిస్తుంది, "సుఖస్య మూలం ధర్మః. ధర్మస్య మూలం అర్థః. అర్థస్య మూలం రాజ్యం." అంటే "ఆనందం యొక్క మూలం ధర్మంబీ ధర్మానికి మూలం వనరులు మరియు వనరుల మూలం నాయకత్వం." ISAME అంటే భారతదేశం, దక్షిణాసియా మరియు మధ్యప్రాచ్యం. 15 దేశాల నుంచి 1600 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారు . 15 ఏళ్ల విరామం తర్వాత హైదరాబాద్‌లో ఈ ఫోరం జరుగుతోంది.

# దళిత,ఆదివాసీల పట్లా మనువాద,బ్రాహ్మణీయాన్ని బయట పెట్టుకున్న బీజేపీ

- ప్రజల మనోభావాలను గాయపరిచిన అమిత్ షా కు కేంద్ర మంత్రి గా ఉండే హక్కే లేదు
- మల్లేపల్లి ప్రభాకర్ సీపీఐ( యం ఎల్) సీపీ రెడ్డి పార్టీ కేంద్ర కార్యదర్శి డిమాండ్



హైదరాబాద్ డిసెంబర్ 20 (నగరనిజం న్యూస్)భారత దేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఉన్నత విద్యా వంతుడు, బదుగు,బలహీన, వర్గాల హక్కుల ఉద్యమ నేతగా ప్రపంచ వ్యాప్తంగా పేరున్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ను నిండు పార్ల మెంట్ సభలో కించా పర్చిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా వెంటనే దేశ ప్రజలకు బే శరుతుగా క్షమాపనలు చెప్పి తన పదవికి రజీనామా చెయ్యాలని సీపీఐ( యం ఎల్) సీపీ రెడ్డి పార్టీ డిమాండ్ చేసింది. దేశంలో మనుధర్మ శాస్త్రం అమలు కోసం పారి తపిస్తున్న %తీం౦% హిందూ మతోన్మాద సముస్తలు ఇందుకోసమే దేశంలో ఎస్సీ ,ఎస్టీ ,మై నర్టి,ఆదివాసీ ,గిరిజన,ప్రజలపై యుద్దనే ప్రకటించి వారిపై దాడులు, గార్ వాపస్ "పేరుతో మణిపూర్, మేఘాలయ మిజోరాం హిందూ మతంలో చేరాలని దాడులు చేస్తున్నారుమధ్యబరత దేశం దండకారణ్యం లో ఉన్న అడివి సంపద దోపిడికై అడివిసిలను మావోయిస్టు ల పేర్లతో కాల్చి చంపుతున్నారన్నారు. ఇది అమిత్ షా ఆధ్వర్యంలోనే కొనసాగుతున్నదని, ప్రజా పాలనను గాలికొదిలి తమ మూల సిద్దాంతం మనుధర్మ పాలనా,ఒకే దేశం,ఒకే చట్టం సనాతన ధర్మం పేరుతో ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని అమలు చేయటం ,దేశం లోని సంపద వారి చేతుల్లో ఉండే విధంగా వారి చేతిలో ఉంచుకోవడం, మనీ,మాఫీయా,మీడియా,తమ ఆధీనంలో ఉంచుకున్నారని విమర్శించారు. హిట్లర్ నాజీ ఇజనే, ఇక్కడ అమలు చేస్తున్నారురాబోయే రోజుల్లో బీజేపీ దాని అనుబంధ హిందూ మత పాసిజం నుండి దళిత,ఆదివాసీ,మై నర్టి,ప్రజలను ఇ ప్రమాదం నుండి తపించాలంటే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు జరిగినా అవమానం ఆయనకు కాదు ఆయన ఏ ప్రజల కోసం మైతే చివరి వరకు వారి హక్కుల కోసం పోరాడాడో వారి మనోభావాలను దెబ్బతీసేలా బీజేపీ,మోడీ,అమిత్ షా లు పని చేస్తున్నారని దుయ్యబట్టారు. తినే పదార్థాలను నుండి,వేసుకునే బట్టల వరకు, చదువుకునే చదువులపై ఆకాంక్షలు వీటన్నింటికీ వ్యతి రేకంగా జీవించే హక్కుల కోసం పీడిత, ప్రజల హిందూ మతోన్మాద పాసిస్ట్ పాలననుండీ నుండి ప్రజలను రక్షించే బాధ్యత విప్లవ సముస్తలకు ఉంది బీజేపీ ని తరిమి కొట్టండి ,దేశాన్ని రక్షించండి నినాదం మీద విప్లవ సముస్తలు అభ్యుదయ,ప్రజాతంత్ర శక్తులు పనిచేయాలని ప్రభాకర్ పిలుపునిచ్చారు.

# శంషాబాద్ మండల్ ఎలక్ట్రీషియన్ కార్మిక సంఘం అధ్యక్షుడిగా చిన్నగండు భాస్కర్

- కార్మికుల సంక్షేమం కోసం పాటుపడతానని భాస్కర్ భరోసా





రాజేంద్రనగర్, డిసెంబర్ 20(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ మండలం ఎలక్ట్రీషియన్ కార్మికుల సంఘం నూతన అధ్యక్షుడిగా చిన్నగండు భాస్కర్ ఎన్నికయ్యారు. ఈ మేరకు శుక్రవారం నాడు శంషాబాద్ లో జరిగిన కార్మికుల సమావేశంలో ఎలక్ట్రీషియన్ కార్మికులు చిన్న గండు భాస్కర్ ను నూతన అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రిషన్ యూనియన్ అధ్యక్షులు జడ అంజయ్య,అధ్యక్షుడు సామల శ్రీకాంత్, జిల్లా అధ్యక్షుడు బాల్ రెడ్డి సారథ్యంలో ఈ మేరకు ఎన్నిక నిర్వహించారు.ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి మాట్లాడిన అధ్యక్షుడు చిన్నగండు భాస్కర్... శంషాబాద్ మండలంలోని ఎలక్ట్రీషియన్ కార్మికులకు వృత్తిపరంగా ఎలాంటి సమస్యలు ఎదురైనా తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అదేవిధంగా కార్మికుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తారని హామీ ఇచ్చారు. కార్మికులంతా ఐకమత్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని చిన్నగండు భాస్కర్ పిలుపునిచ్చారు. కార్మికుల సమస్యలపై పోరాటం సాగించేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని భాస్కర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు చిన్నగండు భాస్కర్ తో పాటు పలువురు రాష్ట్ర, జిల్లా సంఘం నేతలను కార్మికులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిషన్ కార్మిక సంఘం బాలాపూర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు భాస్కర్, గౌరవాధ్యక్షుడు కే కృష్ణ, కోశాధికారి లింగం, ఉపాధ్యక్షుడు దాసు, కార్యదర్శి హైతబాద్ శీను, కార్యనిర్వాక కార్యదర్శులు సాజిద్, పరమేష్, సుమన్, సలహాదారులు సురేష్, భాస్కర్, షఫీ, కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్, శ్రీను, రాజు, నజీర్ తదితర కమిటీ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.



# కమ్మరి శ్రీనివాస్ చారిని పరామర్శించిన సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి





పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 20 నగర నిజం ( ప్రతినిధి సాయిరాం) మండల కేంద్రం గుమ్మడిదలలో నివాస ఉండే కమ్మరి శ్రీనివాస్ చారి వృత్తిరీత్యా సెంట్రింగ్ పని చేస్తూ జీవనం కొన సాగిస్తున్నారు సెంట్రింగ్ పని చేస్తుండగా అకస్మాత్తుగా మొదటి అంతస్తు నుండి కిందపడి తీవ్ర గాయాలయ్యాయి వీరిని సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పరామర్శించారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని అధైర్య పడద్దని తెలిపారు.విశ్వకర్మ సంఘం గుమ్మడిదల అధ్యక్షులు రవీంద్ర చారి సత్యనారాయణ చారి లక్ష్మణ్ చారి విగ్నేష్ చారి రమేష్ చారి మురళి చారి నరసింహా చారి బిక్షపతి చారి పాల్గొన్నారు.

# 150 మంది మానసిక డిజైర్ పీపుల్స్‌కు ఉచిత ఆహారం పంపిణి



హైదరాబాద్ డిసెంబర్ 20 (నగరనిజం న్యూస్ )క్రిస్మస్ మాసం పురస్కరించుకొని టాటా మణి ఛారిటబుల్ ట్రస్ట్, ఫౌస్టియన్ ఫౌండేషన్ నేషనల్ న్యూ ఢిల్లీ, చైర్మెన్ మరియు వ్యవస్థాపకులు డా. లూర్దు జ్యోతి కాకుమాను, పిల్లర్మాత ఫౌండేషన్ నేషనల్ న్యూ ఢిల్లీ ఛైర్మన్ మరియు వ్యవస్థాపకుడు డా. జగదీష్ కుమార్ పోలంకి , డైరీ ఫామ్ హైదరాబాద్ ఉమెన్స్ ఆఫ్ ది హెూప్ స్పాన్సర్ తో కరుణాలయం బుద్వేల్ మానసికంగా డిజైర్ పీపుల్స్ కు శుక్రవారం మధ్యాహ్నం 150 మంది సభ్యులకు ఉచిత ఆహారం అందించారు. అంతకు ముందు కేకు ను కట్ చేసారు. ఈ కార్యక్రమం లో కాకుమాను ప్రవీణ్ కుమార్, పోలంకి ఉషా రాణి పొలంకి జగదీష్ కుమార్, బాణాల ప్రేమలత, గరికిపాటి జగదాబా, అన్నపూర్ణ అన్నపూర్ణయాదవ్, కవిత, వాణి రాణి, శాంత కుమారి, సావత్రి, లావణ్య, మురళీ ఆనంద్, గ్రాజు, ప్రతిభ, గంగమ్మ, ఆగ్నెస్,లతో పాటు అన్ని మహిళా సమూహం నా చర్ చేరారు.

# అర్హులైన పేదవారికి ఇల్లు ఇవ్వడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- పంచాయతీ సెక్రటరీ రామకృష్ణ, మాజీ సర్పంచ్ రజినీత వీరేందర్ గౌడ్, మాజి వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుండాల సాములయ్య



షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 20 నగరనిజం నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామంలో ఇల్లు లేని వారు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో ఇల్లు లేదని దరఖాస్తు చేసుకున్నా వారి ఇంటి వద్దకు వెళ్లి ఇందిరమ్మ కమిటీ సభ్యులు మురళి గౌడ్, అమృత, రాజు, కుమార్, రజిత, జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకమ్మగూడ గ్రామంలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రతిపక్ష నాయకుల మాటలు విని లబ్ధిదారులు ఆందోళన చెందవద్దని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో అందరికీ న్యాయం చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రజినిత వీరేందర్ గౌడ్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ రామకృష్ణ, మాజీ వార్డు సభ్యులు గుండాల సాములయ్య, కాంగ్రెస్ పార్టీ తాలూకా యూత్ ఉపాధ్యక్షుడు గుండాల అనిల్ కుమార్, గ్రామ కమిటీ అధ్యక్షుడు వడ్డే శ్రీనివాస్, నందిగామ మండల ప్రధాన కార్యదర్శి చిర్ర నరసింహ, నందిగామ మండల్ ఎన్ ఎస్ యు మండల అధ్యక్షుడు మొగిలిగిద్ద దేవేందర్ గౌడ్, బియ్యని భాస్కర్ గౌడ్, వడ్డే కృష్ణ, బి చందు, గొల్లపల్లి రాజు, వడ్డే రవి, ఇటిక్యాల శ్రీనివాస్, మొగలిగిద్ద మాధవులు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# గద్దెగూడెంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేసిన అధికారులు

- సొంత జాగా ఉన్న నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత



డిసెంబర్ 20,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలంలోని గద్దెగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ సర్వే చేసిన అధికారులు.సొంత జాగా ఉండి నిరుపేదలైన వారికి ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో మొదటి ప్రాధాన్యత ఉంటుందని అధికారులు తెలియజేశారు.అదే విధంగా సర్వే చేయడానికి గ్రామ ప్రజలు సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస రావు,పంచాయతీ కార్యదర్శి,కాంగ్రెస్ పార్టీ నాయకులు పూర్ణిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచం గర్వించదగ్గ మేధావి డాక్టర్. బాబా సాహెబ్ అంబేద్కర్‌పై కేంద్రహెూం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పాలని మాల మహానాడు నాయకులు డిమాండ్





నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 20:కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా రాజ్యసభ లో అంబేద్కర్ గారిపై వ్యంగ్యంగా చేసిన వివాదాస్పమైన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగావికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలో శుక్రవారం రోజు మాల మహానాడు నాయుకులు అమిత్ షా దిష్టి బొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 16 డిసెంబర్ సోమవారం రోజున రాజ్యాంగ స్థాపితం మరియు దాని కోసం అంబేద్కర్ చేసిన ప్రయత్నాలు పై చర్చ జరుగుతున్నప్పుడు చాలామంది ప్రతిపక్ష నేతలు మోడీ ప్రభుత్వం రాజ్యాంగం ఉల్లంఘనలకు పాల్పడుతోంది అని పేర్కొన్నారు. దీనిని అవకాశంగా తీసుకున్న హెూం మంత్రి అమిత్ షా "ఎన్నిసార్లు అంబేద్కర్ నామ జపం చేయడం కంటే ఏదో ఒక హిందూ దేవుణ్ణి స్మరించుకుంటే మీకు స్వర్గం దక్కేది కదా" అని హెూం మంత్రి అమిత్ షాఇలా అంబేద్కర్ ని ఎగతాళి చేస్తూ మాట్లాడడంపై సరైన పద్ధతి కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోనే ఉన్నతమైన పదవుల్లో ఉండి అంబేద్కర్ ను అవమానించడం సరికాదన్నారు. ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానించే హక్కు నీకు లేదని, అమిత్ షాను వెంటనే మంత్రి పదవి నుంచి తొలగించాలని మాల మహానాడు నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండల అధ్యక్షులు, నాయకులు,ఎస్సీ సెల్ అధ్యక్షులు, మండలాల మాజీ సర్పంచులు, ఉప సర్పంచ్లు, తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# పేదలు, బడుగు బలహీనవర్గాల దేవుడు అంబేద్కర్

- అమిత్ షా అంబేద్కర్ గారి పై చేసిన వ్యాఖ్యలకు బహిరంగ క్షమాపణ చెప్పి, రాజీనామా చేయాలి
- అంబేద్కర్, అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగం అన్న కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి మరియు బిజెపి
- నాయకులు మింగుడు పడదు
- రాజ్యాంగాన్ని మారుస్తామంటే బిజెపి ప్రభుత్వానికి మెజార్టీ తగ్గించిన దేశ ప్రజలు
- రాజ్యాంగాన్ని మారుస్తామంటే కెసిఆర్ ను మార్చిన తెలంగాణ ప్రజలు
- రానున్న రోజుల్లో బిజెపి పార్టీకి బుద్ధి చెప్పడానికి దేశ ప్రజలు సిద్ధంగా ఉన్నారు
- దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్



అక్బర్ పేట భూంపల్లి మండలం, డిసెంబర్,20,(నగర నిజం): మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మాట్లాడుతూ పేదలు, బడుగు బలహీనవర్గాల ప్రజలు అంబేద్కర్ గారిని దేవుడుగా కొలుస్తారని తెలిపారు. పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా గారు అంబేద్కర్ పైన చేసిన వ్యాఖ్యలు దురదృష్టకరమని, రాజ్యాంగం కల్పించిన పదవిలో ఉండి ఆ విధంగా మాట్లాడితే అమిత్ షా గారిని చూసి దేశ ప్రజలు సిగ్గుపడుతున్నారని తెలిపారు. తక్షణమే అమిత్ షా గారు బహిరంగ క్షమాపణ చెప్పి, తన యొక్క మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి మరియు బిజెపి నాయకులకు అంబేద్కర్ గారు అన్న అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగం అన్న మింగుడు పడదని అందుకే పది సంవత్సరాలు అధికారంలో ఉండి రాజ్యాంగాన్ని మారుస్తామని చెప్పి ఎలక్షన్లోకి వచ్చిన వారికి దేశ ప్రజలు సీట్లు తగ్గించిన విషయాన్ని గుర్తుంచుకోవాలని తెలియజేశారు. బిఆర్ఎస్ అధికారంలో ఉండగా రాజ్యాంగాన్ని మార్చాల్సిందే అని చెప్పిన కేసీఆర్ గారిని మార్చిన విజ్ఞులు తెలంగాణ ప్రజలని తెలిపారు. రానున్న రోజుల్లో బిజెపి పార్టీకి బుద్ధి చెప్పడానికి దేశ ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉత్తం నరేష్, ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, జీడిపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా ఇందిరమ్మ ఇండ్ల సర్వే పాల్గొన్న మాజీ వార్డు మెంబర్ గుండాల శోభారాణి వేణుగోపాల్



షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 20 నగర నిజం ఎన్నికల మేనిఫెస్టులో ఇచ్చిన ఆరు పథకాల హామీలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమానికి అడుగు వేసిందని,అందులో నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామంలో ఇందిరమ్మ ఇంటింటా సర్వేలో ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి ని కాంగ్రెస్ నాయకులు గుండాల వేణుగోపాల్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తాలూకా యూత్ ఉపాధ్యక్షుడు గుండాల అనిల్ కుమార్, గుండాల శివలింగం. కుమ్మరి నరసింహ. గురుస్వామి కుమార్. ఎర్రోళ్ల సిద్దు .గురుస్వామి రాజేష్. గుండాల శ్రీకాంత్. ,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు గా దేశాపాక శ్రీనివాస్

- సహాయ కార్యదర్శి గా గుంటోజు ఆంజనేయ చారీ



చౌటుప్పల్ డిసెంబర్ 20 (నగర నిజం) : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో జిల్లా ప్లీనరీ టీజీఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సభకు భువనగిరి జిల్లా అధ్యక్షుడు దేశపాక శ్రీనివాస్ అధ్యక్షతన వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోదండ రామ్ సభను ఉద్దేశించి మాట్లాడాడు. పేద ప్రజల కోసం ప్రతి నిత్యం ప్రజల్లో పార్టీ ఉంటుందని. ప్రొఫెసర్ కోదండ రామ్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా సమస్యలపై మా పార్టీ ఆధ్వర్యంలో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను .పరిష్కరించడానికి పార్టీ కృషి చేస్తుందని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీలో జరిగిన సంఘటన గురించి. మాట్లాడుతూ తప్పు చేసిన వ్యక్తులే అసెంబ్లీని అడ్డుకోవడం చట్ట విరుద్ధమని ఆయన పేర్కొన్నాడు.ఒక వ్యక్తి కోసం పార్టీ నడిస్తే అది రాజరికం అవుతుందని.ప్రజాస్వామ్యంలో ప్రజల పైన భారంగా మారుతుందని ప్రజల అవసరాలకు అనుగుణంగా పార్టీలు నడవాలని ఆయన సూచించారు. కేటీఆర్ ప్రజా సొమ్మును దుర్వినియోగం చేశాడని,చట్టం ప్రకారమే జనం యొక్క సొమ్మును వినియోగించాలి చట్టం చేయకుండా డబ్బులు తీయడం చట్టానికి విరుద్ధం అందుకు చట్టం తన పని చేస్తుందని చట్టానికి ఎవరు అతిధులు కారనిఆయన ప్రసంగించారు.అంతకుముందు పార్టీ ప్లీనరీని ప్రారంభించడానికి వచ్చిన తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ జెండా ఆవిష్కరణ చేశాడు. అనంతరం సభ ప్రారంభించి.అమరవీరులకు నివాళులర్పించారు .ప్రొఫెసర్ కోదండరాం ముఖ్యఅతిథిగా హాజరై ప్రజలను చైతన్య పరిచారు. ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని యాదాద్రి భువనగిరి జిల్లా అభివృద్ధికి అహర్నిశలు తెలంగాణ జన సమితి పాటుపడుతుందని. పార్టీ ప్రజలకుఅందుబాటులో ఉంటుందని పార్టీ యొక్క క్రమశిక్షణ దశ నిర్దేశం చేశారు.పార్టీ పటిష్టకు జిల్లా కార్యవర్గం ప్రజల సమస్యలపై అనునిత్యం జనాల్లో ఉండి జనం సమస్యను పరిష్కరించాలని జిల్లా పార్టీకి సూచించారు.పార్టీ అభివృద్ధిపై పార్టీ 12 తీర్మానాలను ఆమోదించింది.రానున్న రోజుల్లో పార్టీ 12 తీర్మానాలను ప్రజలకు అందుబాటులో తీసుకురావడానికి కృషి చేస్తారని ప్రొఫెసర్ కోదండరాం పార్టీకి ఆదేశించారు.ఈ కార్యక్రమం లో టీజేఏసీ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు మరొకసారి భువనగిరి జిల్లా అధ్యక్షునిగా దేశపాక శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా గంగాసాని శ్రీనివాస్ రెడ్డి,ఉపాధ్యక్షునిగా డాక్టర్ నకరకంటి అశోక్, సహాయ కార్యదర్శిలుగా గుంటోజు ఆంజనేయ చారి మందాల బాలకృష్ణారెడ్డి,నూతనంగా ఎన్నికయ్యారు.ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు లక్ష్మారెడ్డి. టీజేఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి. ఉపాధ్యక్షులు మల్ల యాదయ్య, మండల పార్టీ నాయకులు బలిక నరసింహ,జమ్మి గిరిబాబు, కొత్తపెల్లి గోవర్ధన్, గడ్డం యాదగిరి,అశోక చారి, దయానందం, కూన యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలోనే పేదలకు ఇందిరమ్మ ఇండ్లు సర్వే చేస్తున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బుగ్గ శ్రావణ్



షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 20 నగర నిజం బడుగు బలహీన వర్గాల పేదలకు కాంగ్రెస్ పాలనలో ఇందిరమ్మ ఇండ్లు అని కాంగ్రెస్ పార్టీ నాయకులు బుగ్గ శ్రవణ్ అన్నారు.తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు శుక్రవారం నందిగామ బుగ్గని గూడ గ్రామంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశానుసారము గ్రామ కార్యదర్శి రవి తో కలిసి సర్వే చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా బుగ్గ శ్రవణ్ మాట్లాడుతూ ఇల్లు లేని నిరు పేదలు ప్రజా పాలనలో సమర్పించిన దరఖాస్తూ ఆధారంగా గ్రామ కార్యదర్శి ఇందిరమ్మ పథకం కింద పూర్తిస్తాయి అర్హత గల నిరు పేద కుటుంబలకు ఇళ్ల ను అందజేసే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బుగ్గ సములయ్య, ఇందిరమ్మ కమిటీ ప్రైసిడెంట్ బుగ్గ యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.ద

# పేట జిల్లాను తెలంగాణ సీఎం కప్‌లో అగ్రస్థానంలో నిలబెట్టాలి

- నారాయణపేట స్పోర్ట్స్ కరెటే అసోసియేషన్ (క్యూ) జిల్లా అధ్యక్షులు లొట్టి శ్రీనివాసులు





నారాయణపేట, డిసెంబర్ 20,( నగర నిజం): నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు లైన్స్ క్లబ్ ఆవరణలోసీఎం కప్ లో భాగంగా జిల్లాస్థాయి కరాటే సెలక్షన్స్ నిర్వహించడం జరిగింది.జిల్లా స్థాయి కరాటే పోటీల సెలక్షన్స్ కు జిల్లా లోని నలుమూలల నుంచి 100 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాయణపేట స్పోర్ట్స్ కరాటే డు అసోసియేషన్ (క్యూ) జిల్లా అధ్యక్షులు లొట్టి శ్రీను మాట్లాడుతూ ఈనెల 31, జనవరి1,2 తేదీలలో హైదరాబాదులోని యూసుఫ్ గూడా కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో మూడు రోజులపాటు సెలక్షన్స్ ఉంటాయని తెలిపారు. జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో కరటే విద్యార్థులు హాజరై ఉత్తమ ప్రదర్శన ప్రదర్శించి తెలంగాణలోనే నారాయణపేట జిల్లా పేరును మొదటి స్థానంలో నిలపాలని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గ్రామీణ ప్రాంతాలలో ఉండే విద్యార్థిని, విద్యార్థులు వారిలో క్రీడల పట్ల ఉండే ప్రతిభను వెలికి తీయాలని ఉద్దేశంతో సీఎం కప్ ను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులను జాతీయ స్థాయికి అలాగే అంతర్జాతీయ స్థాయికి అందించాలని మంచి సంకల్పంతో సీఎం కప్ ఉద్దేశమని తెలియజేశారు. అలాగే కరాటే సెలక్షన్స్ లో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులు 12 బంగారు పతకాలు, ఏడు వెండి పథకాలు, ఐదు క్యాంస పథకాలు సాధించారు. వీరిని ఉద్దేశించి జిల్లా డి.వై.ఎస్.ఓ. మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి సీఎం కప్పు ఆటల పోటీలలో భాగంలో కరాటే ను కూడా చేర్పించడం. చాలా ఆనందదాయకం అన్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో కూడా పథకాలు సాధించి మన నారాయణపేట జిల్లాకు, కరాటే మాస్టర్ లకు మంచి పేరు తీసుకురావాలని కొనియాడారు. అదేవిధంగా ఈ సర్టిఫికెట్స్ విలువైనవని స్పోర్ట్స్ కోటాలో 2% సర్టిఫికెట్స్ పనికొస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో , మున్సిపల్ కమిషనర్ భోగి శ్వరరావు, మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, మత్స్యకార జిల్లా అధ్యక్షులు కోళ్ల వెంకటేష్ ,డ్రాగన్ శోటో ఖాన్ కరాటే డు స్పోర్ట్స్ స్టైల్ చీఫ్ సలాం బిన్ ఉమర్, కరాటే జిల్లా కమిటీ కోశాధికారి సయ్యద్ ఇస్మాయిల్, ఉపాధ్యక్షులు సీతారాములు, అమ్రేష్, తిమ్మప్ప అశోక్,కో ఆప్షన్ మెంబర్ శంషుద్దీన్ , రహీం పటేల్ , జాయింట్ సెక్రటరీ మహమ్మద్ సలీం, ఆరిఫ్, మౌనిక, అంజన్ ప్రసాద్ , నరసింహ, అశోక్ ,వెంకటేష్ ,చాంద్ పాషా కరటే విద్యార్థిని,విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

- మరికల్ ఏఎస్ఐ మసూద్



నారాయణపేట,డిసెంబర్ 20, (నగరనిజం ):నారాయణపేట జిల్లాలోని మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మరికల్ సబ్ స్టేషన్ 167 జాతీయ రహదారి పై ఏఎస్ఐ మసూద్ ఆధ్వర్యంలో విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. అదేవిధంగా అనుమానిత వ్యక్తులను ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ మసూద్ మాట్లాడుతూ వాహనదారులు తప్పకుండా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని, మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని మద్యం సేవించి వివాహనాలు నడపరాదు. మైనర్ లకు డ్రైవింగ్ చేయరాదని చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వరాదని తెలిపారు. వాహనాలకు తప్పనిసరిగా నెంబర్ ప్లేట్లు ఉండాలని, నెంబర్ ప్లేట్లు లేకపోతే వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ఏఎస్ఐ తెలిపారు.

# ఆటో వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలి

- చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లకుండా ముందస్తు అరెస్టు



నారాయణపేట,డిసెంబర్ 20,( నగర నిజం ):ఆటో, క్యాబ్, ట్రాక్స్ డ్రైవర్స్ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో పోలీసులు ఆటో కార్మికులను ముందస్తుగా అరెస్టు చేయడం సరైనది కాదు తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ (టియుసిఐ) జిల్లా కార్యదర్శి బి.నరసింహ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో, టాక్సీ, క్యాబ్ డ్రైవర్లకు ఇచ్చిన హామీల అమలకై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆటో వర్కర్స్ జేఏసీ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునిచ్చారు పోలీసులు కార్మికులు వెళ్లకుండా ముందస్తుగా అరెస్టు చేయడం సరైనది కాదన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఆటో క్యాబ్ డ్రైవర్లకు అధికారంలోకి రాగానే సంవత్సరానికి 12,000 ఇస్తామని ప్రకటించడం జరిగింది ఈ హామీని వెంటనే అమలు చేయాలన్నారు ఆటో క్యాబ్ డ్రైవర్లకు సంవత్సరానికి 15000 రూపాయలు ఇవ్వాలి, ఆటో రవాణా రంగ కార్మికులకు సంక్షేమలో ఏర్పాటు చేయాలి, ఓలా, ఉబర్, రాపిడో ద్వారా అక్రమంగా నడుస్తున్న టూవీలర్లు నిషేధించాలి, ఆటోలకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలి, యాక్సిడెంట్ భీమను 10 లక్షలకు పెంచి సాధారణ మరణాలకు వర్తింపజేయాలి, 50 సంవత్సరాల నిండిన ఆటో డ్రైవర్లకు వృద్ధాప్య పింఛన్లు ఇవ్వాలి, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2019 మోటార్ వాహనాల చట్టాన్ని రద్దు చేయాలి, రాష్ట్రంలో ఆటోలకు, క్యాబ్ లకు పార్కింగ్ స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జ నరసింహ, తెలంగాణ ప్రగతిశీల ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు సాదిక్, నారాయణరెడ్డి, నారాయణ కథలప్ప, జమీరుద్దీన్, సాబీర్, నయుం, ఎల్లప్ప లను అరెస్టు చేయడం అరెస్టు చేసిన నాయకులని వెంటనే విడుదల చేయాలి.

# శ్రీనిధి రుణాల పంపిణీ త్వరగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 20 నగర నిజం : వికారాబాద్ జిల్లాలో బ్యాంక్ లింకేజి , శ్రీనిధి రుణాల పంపిణి త్వరితగతిన పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.శుక్రవారం కల్లెక్టరేట్ కాన్ఫరెన్సు హాలు నందు గ్రామీణ అభివ్రుది అధికారి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశం లో అయన మాట్లాడుతూ మహిళా సంఘాలు లోను భీమా ను వినియోగించుకోవాలని తెలిపారు. 60 సంవత్సరాల లోపు ఉన్న మహిళ సంఘ సభ్యులు తీసుకున్న బ్యాంక్ రుణాలకు ప్రభుత్వం తేది 14-03-2024 నుండి ఉచిత లోను సౌకర్యం కల్పించిందని, మరియు ప్రమాద భీమా పథకాన్ని అమలు చేస్తుందని అయన తెలిపారు. లోను భీమా తీసుకున్న సభ్యురాలు చనిపోతే ఆమె యొక్క లోను కు సంబంధించిన దృవీకరణ పత్రాలు మండల సమైఖ్య లో సమర్పించి లబ్ది పొందాలని అయన సూచించారు.జిల్లాలో బ్యాంకు లింకేజి ద్వారా అర్హత కలిగిన సంఘాలకు టార్గెట్ ప్రకారం రుణాలను అందించాలని, జిల్లా లక్ష్యాలను సాధించాలని ఆన్నారు జిల్లాలో మహిళా సమాఖ్య సంఘాలకు బ్యాంకు లింకేజి, శ్రీనిధి ద్వారా అర్హత కలిగిన సంఘాలకు రుణాలను టార్గెట్ ప్రకారం రుణాలను పంపిణీ.లక్ష్యానికి అనుగుణంగా పంపిణీ చేయాలని తెలిపారు. అదే విధంగా రుణాల పంపిణీ తో పాటు రికవరీ వంద శాతం పూర్తి చేయాలని తెలిపారు. ప్రతి వారము గ్రామీణ అభివృది అధికారి అధ్వర్యంలో క్షేత్ర స్థాయి సిబ్బందితో సమీక్షించాలని, రికవరుల పై ప్రత్యేక శ్రద్ధ కనబరాచాలని తెలిపారు. లోన్లు తీసుకునేటప్పుడు ఏవైనా సమస్యలు ఏర్పడితే అధికారి దృష్టికి తీసుకురావాలని, క్లెయిమ్ లకు సంబంధించిన రిపోర్ట్ సబ్మిట్ చేయాలనీ ఆదేశించారు. లోన్ల పై అందరికి అర్థమయ్యేటట్లు చెప్పి, బ్యాంక్ లింకేజి రికవరీ లు 100 శాతం పూర్తి అయ్యేటట్లు చూడాలన్నారు. టూవీలర్ పైన మొబైల్ క్యాంటీన్ , బ్రౌన్ రైసు, మిల్లెట్స్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృధి అధికారి శ్రీనివాస్ , అదనపు పి డి సరోజ, శ్రీనిధి ఆర్ ఎం ఉదయకుమారి ,డి పి ఎం లు , ఎ పి ఎం లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం

21 శనివారం,డిసెంబర్,2024

# అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

- ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు




వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 20 నగరనిజం :అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షాను భర్త రఫ్ చేయాలని వికారాబాద్ జిల్లా కేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పై పార్లమెంటు సభలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం జరిగింది దేశానికి రాజ్యాంగం రాసినటువంటి అంబేద్కర్ పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయినా అంబేద్కర్ పై తన నోరు అదుపులో పెట్టుకోకుండా అమిత్ షా ఇష్టానుసారంగా మాట్లాడడం జరుగుతుంది. దేశంలో మతోన్మాద దాడుల తో ఆర్ఎస్ఎస్ బిజెపి దాడులు చేస్తుంది పార్లమెంటు సభల్లో ప్రజల గురించి మాట్లాడాల్సింది పోయి అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని రాజ్యాంగంపై ప్రమాణ స్వీకారం చేసి మంత్రి పదవిలో ఉన్నాడు వెంటనే అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని ప్రధానమంత్రి స్పందించి అమిత్ షా ను భర్తరఫ్ చేయాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేయడం జరిగింది. అంబేద్కర్ పైచేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోకపోతే రాష్ట్రంలో జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపడతామని వెంటనే సుప్రీంకోర్టు అమితాషా పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని దేశద్రోహం కేసు పెట్టాలని దేశంలో ఉన్న లౌకిక ప్రజాస్వామ్య శక్తులకు క్షమాపణలు చెప్పాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆర్ మహిపాల్ సిఐటియు జిల్లా కార్యదర్శి రామకృష్ణ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సతీష్ తేజ రాకేష్ సిద్దు వంశీ తదితరుల నాయకులు పాల్గొన్నారు.

# ఆన్ లైన్ బెట్టింగ్ యువకుడు బలి

- అప్పుల బాధ భరించలేక ఆత్మహత్య చేసుకున్న వైనం
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మహేశ్వరం పోలీసులు



మహేశ్వరం డిసెంబర్ 20 (నగరనిజం) :ఆన్ లైన్ బెట్టింగ్ ల అప్పుతో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది, సీఐ హెచ్ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం, మహేశ్వరం గ్రామానికి చెందిన ఎదిరే సాయికిరణ్ (21) నగరంలోని నారాయణగూడలో అవినాష్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు, ఇంట్లో ఎవరు లేని సమయంలో ఈనెల 19వ తారీఖు నాడు ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు, వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో 108లో పోలీసులు ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందు శుక్రవారం మరణించారు,ఆన్ లైన్ బెట్టింగ్ లు ఆడి అప్పులు చెల్లించలేని తరుణంలోనే ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

# కేటీర్‌పై రేవంత్ రెడ్డి కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

- బిర్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూమోల్ల కృష్ణయ్య



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 20 నగర నిజం :మాజీ మంత్రివర్యులు, బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు, కేటీఆర్ పై ,పెట్టిన అక్రమ కేసులను, వెంటనే ఎత్తివేయాలని, కెసిఆర్ కుటుంబం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కక్ష్య సాధింపు చర్యల్ని మానుకోవాలని, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బి.ఆర్.టి యు, రాష్ట్ర ఉపాధ్యక్షులు టైగర్ భూమోల్ల కృష్ణయ్య డిమాండ్ చేశారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల కొనుగోలు కేసు, ( ఓటుకు నోటు) కేసులో జైలు కూడు తిన్న రేవంత్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ కుటుంబం పై కక్ష్యగట్టి కాంగ్రెస్ పార్టీ అవినీతి, అక్రమాలను, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవినీతి అక్రమాలను ,అడ్డుకొని ప్రజల్లోకి తీసుకెళుతున్నందుకే కేటీఆర్ పై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కక్ష్యగట్టి,ఏదో ఒక అక్రమ కేసు బనాయించి ,కేసీఆర్ కుటుంబాన్ని అభాసుపాలు చేసి,జైళ్ళకు, పంపాలని చూస్తున్నాడని, కృష్ణయ్య ఆరోపించారు. ఫార్ములా ఇ రేస్ కార్లలో ఎలాంటి అవినీతి అక్రమాలు జరగలేదని బిఆర్ఎస్ పార్టీ మొత్తుకుంటున్న, గతంలో సంబంధిత శాఖ మంత్రి కేటీఆర్ మొత్తుకుంటున్న , రాత్రికి రాత్రే కేటీఆర్ పై అక్రమ కేసు బనాయించడం ఏందని కృష్ణయ్య ప్రశ్నించారు? కేటీర్ కు , హరీష్ రావుకు, టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలకు, భయపడుతున్న రేవంత్రెడ్డి ఏదో ఒక అక్రమ కేసు బనాయించి ఎట్టి పరిస్థితులలో కేటీఆర్ ని హరీష్ ని, కౌశిక్ రెడ్డిని, పల్లా రాజేశ్వర్ రెడ్డిని, జైల్లో పెట్టాలని చూస్తున్నాడని విమర్శించారు. ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కొత్త సంప్రదాయాలకు తెరలేపుతున్నాడని విమర్శించారు. అనేక మంత్రివర్గ, శాఖలు తన దగ్గర పెట్టుకొని, అధికారులను తన ఇష్టానుసారంగా వాడుకొని, బెదిరించి, ప్రతిపక్ష పార్టీ నాయకులపై కేసులు పెట్టిస్తున్నాడని విమర్శించారు. ఇది మంచి సంప్రదాయం కాదని భవిష్యత్తులో మళ్లీ బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, రాగానే తర్వాత పరిణామాలు ఇలాగే ఉంటాయని కృష్ణయ్య హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని, ఏ ఒక్క మంచి పని చేయలేదని, ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ పైన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన, తీవ్రంగా వ్యతిరేకత వచ్చిందని, ఎద్దేవ చెశారు.గతంలో ఇలాంటి, ప్రజలకు వ్యతిరేకంగా, పిచ్చి పిచ్చి పనులు చేసే, ముఖ్యమంత్రిని ఎప్పుడు చూడలేదని గుర్తు చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి తుగ్లక్ పాలన సాగిస్తున్నాడని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కేసులకు, జైల్లకు, భయపడరని తెలంగాణ ఉద్యమ సమయంలో ఎన్నో కేసులు పెట్టన, జైళ్ళకు పంపిన, భయపడ్డ దాఖలాలు లేవని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కక్ష్య పూరితంగా. కేసులు పెట్టి జైలుకు పంపి ప్రజలలో చులకన అవుతున్నారని గుర్తు చేశారు. వారి వైఖరి ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అధికారులు రాజ్యాంగానికి కట్టుబడి పని చేయాలని ఎవరికీ తొత్తులుగా ఉండకూడదని సూచించారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కక్ష సాధింపు చర్యలకు వ్యతిరేకంగా,పోరాటాలకు సిద్ధం కావాలని, పిలుపునిచ్చారు.

# ఫస్ట్ సౌత్ జోన్ టి20 క్రికెట్‌లో.. అయాన్ అహ్మద్ అద్భుత ప్రదర్శన...

- శుభాకాంక్షలు తెలిపిన తాండూర్ ఆల్మాస్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం




నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 20 :ఆల్మాస్ ఇంటర్నేషనల్ స్కూల్, తాండూర్ 8వ తరగతి చదువుతున్న ఆయాన్ అహ్మద్ ఫైన్ క్యాబ్ క్రికెట్ మైదానంలో హైదరాబాద్ లో నిర్వహించిన తెలంగాణ స్కూల్ క్రికెట్ అసోసియేషన్ ఫస్ట్ సౌత్ జోన్ టి20 క్రికెట్ లో(అండర్.14 బాలుర) తన జట్టుతో అద్భుత ప్రదర్శన రన్నరప్ స్థానం సాధించారు. అదేవిదంగా ఉత్తమ బౌలర్ టైటిల్ ని సొంతం చేసుకున్నారు. క్రికెట్ పట్ల ఆయాన్ కి ఉన్న ఆసక్తి, కృషి, అంకిత భావంతో పాఠశాలకి, తల్లిదండ్రులకు పేరు, ప్రతిష్టలు తీసుకురావడం పట్ల ఆయనను స్కూల్ యాజమాన్యం అభినందించింది. ఈ సందర్భంగా మౌలానా మహమ్మద్ అబ్దుల్ అజర్ ఖాస్మి, మౌలానా అబ్దుల్ రెహ్మాన్ అజర్ ఖాస్మి, పాఠశాల సిబ్బంది అయాన్ అహ్మద్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో ఆయన మరింత రాణించేలా ఎదగాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# టెట్ పరీక్షా కేంద్రాలను అభ్యర్థుల సొంత జిల్లాలోనే కేటాయించాలి

- -తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సాగర్
- -ఆర్ట్ క్రాఫ్ట్ టీచర్ పోస్టులను భర్తీ చేయాలి



ఖమ్మం ( నగర నిజం ప్రతినిది) : జనవరి 2 నుండి 20 వరకు నిర్వహించనున్న తెలంగాణ టెట్ పరీక్షా కేంద్రాలను అభ్యర్థుల సొంత జిల్లాలోనే కేటాయించాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సాగర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అభ్యర్థులకు వివిధ జిల్లాల్లో పరీక్షా కేంద్రాలను కేటాయించడం వలన తీవ్ర అసౌకర్యానికి గురయ్యారని కొంతమందికి ఒకేరోజు రెండు పరీక్షలు వేర్వేరు జిల్లాల్లో కేటాయించడంలో రాయలేక ఇబ్బంది పడ్డారని గతంలో జరిగిన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని పరీక్షా కేంద్రాల కేటాయింపు సొంత జిల్లాలో జరగాలని కోరారు. నిరుద్యోగుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని టెట్ పరీక్ష ఫీజు తగ్గించటం 11000 పోస్టులతో డీఎస్సీ నిర్వహించి నియామక పత్రాలు జారీ చేయడం మిగతా పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టడానికి కసరత్తు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. 2025 లో నిర్వహించే డీఎస్సీలో పోస్టుల సంఖ్య పెంచాలని ఆర్ట్ క్రాఫ్ట్ టీచర్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కాంతారావు జిల్లా నాయకులు కోట వెంకట్ ఎడెల్లి వెంకట్ శ్రీనివాస్ నరేష్ సలీం పాషా సాంసన్ రవి వెంకన్న మల్లికార్జున్ అశోక్ సుధాకర్ మురళి గుండా వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ప్రజ్ఞాపూర్ 3వ వార్డు యూత్ అధ్యక్షులు కాటుకళ్యాణ్ కుమారుని నామకరణ నికి హాజరైన మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, డిసెంబర్,20,(నగర నిజం):మున్సిపల్ ప్రజ్ఞాపూర్ 3వ వార్డు కు చెందిన బి ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు కాటుకళ్యాణ్ కుమారుని నామకరణకి హాజరైన మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి విచ్చేసి కాటు కళ్యాణ్ కుమారుని ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ 3వ వార్డు కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య ముదిరాజ్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీరామ్ మల్లేశం, వార్డు అధ్యక్షులు శ్రీరామ్ మల్లేశం,కాటు కుమార్, మున్సిపల్ ప్రజ్ఞాపూర్16వ వార్డు బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మన్నె వెంకటేష్ ,మెతుకు సాయిబాబా, కాటు రాకేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచేందుకు ఉపాధ్యాయుల ప్రత్యేక శ్రద్ధ వహించాలి : డిఇఓ రమేష్ కుమార్





నాగర్ కర్నూల్ జిల్లా డిసెంబర్ 20, (నగర నిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) కల్వకుర్తి మండల కేంద్రాల్లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని, తర్నికల్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో నాగర్ కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు పెడుతున్న భోజనం, వంట సరుకులు, కూరగాయలు తనిఖీ చేసి శుచి, శుభ్రత తప్పనిసరిగా పాటించాలని, విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. పాఠశాల పరిసరాలు, వంట గది, స్టోర్ రూమ్, తరగతి గదుల్ని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం డిఇఓ మాట్లాడుతూ.. పాఠశాల పరిసరాలతో పాటు విద్యార్థులు నిద్రించే గదులు, టాయిలెట్లు, వంటశాలల్లో పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యమివ్వాలని సూచించారు. విద్యార్థులకు వడ్డించే ఆహారం కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని, శుద్ధి చేసిన నీటిని అందించాలని సూచించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. పాఠశాలలకు సమయపాలన పాటించాలని ఉపాధ్యాయుల విద్యార్థుల హాజరు రిజిస్టర్ ను డిఇఓ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఇఓ వెంట కోఆర్డినేటర్ బరపటి వెంకటయ్య, కల్వకుర్తి మండల విద్యాధికారి శంకర్ నాయక్ ఉన్నారు.

# పదో తరగతి పరీక్షలకు ఇంకా 95 రోజులు విద్యార్థులు సమయాన్ని వృధా చేయకండి: డీఈఓ రమేష్ కుమార్



నాగర్ కర్నూల్ జిల్లా డిసెంబర్ 20 (నగర నిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) పదో తరగతి విద్యార్థులను పరీక్షలకు సబ్జెక్ట్ టీచర్లు ప్రణాళికాబద్ధంగా సన్నద్ధం చెయ్యాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ శుక్రవారం సాయంత్రం పత్రిక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. పరీక్షల నిర్వహణకు ఎస్ఎస్సి బోర్డు, ప్రభుత్వం గురువారం షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో మార్చి 21వ తేదీ నుండి జరగనున్న పదో తరగతి పరీక్షలు మెరుగైన ఫలితాలు సాధించేలా సబ్జెక్టు ఉపాధ్యాయులు ఆయా సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డీఈవో సూచించారు. పదవ తరగతి పరీక్షలకు ఇంకా దాదాపుగా 95 రోజులు మాత్రమే మిగిలి ఉందని, ఇక విద్యార్థులు పరీక్షలు రాయడానికి చదువుపై దృష్టి సారించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ విషయంలో తల్లిదండ్రులు కూడా చొరవ చూపాలని ఆయన సూచించారు. పరీక్షలు పూర్తి అయ్యే వరకు ప్రతీ సబ్జెక్టు ఉపాధ్యాయుడు ప్రభుత్వ పాఠశాలలో ఉదయం, సాయంత్రం నిర్వహించే ప్రత్యేక తరగతుల ద్వారా సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రణాళికాబద్ధంగా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయలకు డీఈఓ స్పష్టం చేశారు. రానున్న పదవ తరగతి ఫలితాల్లో నాగర్ కర్నూలు జిల్లాను రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కృషి చేయాలని సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ మాధ్యమాల 304 పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న 10553 మంది విద్యార్థులు ఈ విద్యా సంవత్సరం పదో తరగతి పరీక్షలకు హాజరు కానున్నారని డిఇఓ తెలిపారు. వచ్చే సంవత్సరం మార్చి 21వ తేదీ నుంచి ఏప్రిల్? 4వ తేదీ వరకు పదో తగగతి పరీక్షలు జరగనున్నాయని తెలిపారు. ఈ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరగనున్నాయని డిఇఓ తెలిపారు.

# రామకృష్ణ చారి మరణం జిల్లా రెవెన్యూ శాఖకు తీరని లోటు: కలెక్టర్



నాగర్ కర్నూల్ జిల్లా డిసెంబర్ 20,( నగర నిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) విశ్రాంత తహసిల్దార్, కలెక్టరేట్ రెవిన్యూ భూ సేకరణ శాఖలో విధులు నిర్వహిస్తున్న రామకృష్ణ చారి మరణం జిల్లా రెవెన్యూ శాఖకు తీరని లోటు అని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని మృతిచెందిన రామకృష్ణ చారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, రామకృష్ణ చారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని నిర్మించిన, నిర్మించనున్న ప్రాజెక్టులు, రహదారులు, వివిధ అభివృద్ధి పనులకై సేకరించే భూ సేకరణ శాఖలో విధులు నిర్వహిస్తున్న రామకృష్ణ చారి మృతి చెందడం రెవెన్యూ శాఖకు తీరని లోటు అని అన్నారు. కొత్తగా వచ్చే రెవెన్యూ ఉద్యోగులకు రామకృష్ణ చారి ఒక మార్గదర్శకంగా నిలిచారని తెలిపారు. జిల్లా రెవిన్యూ ఉద్యోగుల సంఘం ఖాజా మైనుద్దీన్ మాట్లాడుతూ... 2004లో తాహసిల్దారుగా ఉద్యోగ విరమణ పొంది, 2016 జిల్లా ఆవిర్భావం నుండి కలెక్టరేట్ లో భూసేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ నిష్పక్షపాతంగా విధులు నిర్వహించారని కొని ఆడారు. రామకృష్ణ చారి మరణం జిల్లా రెవిన్యూ శాఖకు తీరని లోటు అని ఆయన తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ కే సీతారామారావు కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, కలెక్టరేట్ అధికారులు రామకృష్ణా చారి మృతదేహానికి నివాళులు అర్పించారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం

21 శనివారం,డిసెంబర్,2024

# ఆటో కార్మికుల జీవితాలతో ఆటలాడుకోకండి

- బీఎంఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి రవిశంకర్
- ఆటో డ్రైవర్లుగా అసెంబ్లీకి వెళ్తే ప్రయోజనం ఏమిటని కేటీఆర్ కు రవిశంకర్ ప్రశ్న
- రాజకీయ నాయకుల ఉచ్చులో పడొద్దని ఆటో కార్మికులకు రవిశంకర్ హెచ్చరిక





రాజేంద్రనగర్, డిసెంబర్ 20(నగరనిజం ప్రతినిధి):ఆటో కార్మికుల జీవితాలతో రాజకీయ నాయకులు ఆటలాడుకోవద్దని బీఎంఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి రవిశంకర్ సూచించారు. ఆటో డ్రైవర్ల వేషం కట్టి ఆటోలతో అసెంబ్లీలోకి వెళ్లడం వల్ల కార్మికులకు ఒరిగిందేమీ లేదని రవిశంకర్ విమర్శించారు. మహాలక్ష్మి పథకం నేపథ్యంలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన నేపథ్యంలో ఆటో డ్రైవర్లకు ఏటా 12 వేల ఆర్థిక సాయంతో పాటు ఆటో డ్రైవర్ల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలు నేపథ్యంలో కేటీఆర్ తో పాటు బీఆర్ఎస్ నేతలు ఆటో డ్రైవర్లుగా అవతారం ఎత్తి అసెంబ్లీలోకి వెళ్లాలని, దీనివల్ల ఆటో కార్మికులకు ఒరిగిందేమిటో చెప్పాలని రవిశంకర్ డిమాండ్ చేశారు. రాజకీయ నాయకులు తమ స్వార్థం కోసం ఆటో కార్మికుల జీవితాలను పణంగా పెట్టొద్దన్నారు. ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం ప్రతిపక్షాలన్నీ బంద్ కు పిలుపునివ్వడం అభినందనీయమన్నారు.అయితే ప్రతిపక్ష పార్టీల నేతలు బంద్ కు పిలుపునివ్వడంలో చిత్తశుద్ధి కొరవడిందని ఆయన విమర్శించారు. మరోవైపు రాజకీయ నాయకుల మోసపూరిత వాగ్దానాలను నమ్మి ఆటో కార్మికులు మోసపోవద్దని రవిశంకర్ హెచ్చరించారు.

**• ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలి**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని బీఎంఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి రవిశంకర్ డిమాండ్ చేశారు. తక్షణమే ఆటో కార్మికుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం కల్పించడంతో పాటు ఏటా 12 వేల ఆర్థిక సాయం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఆటో కార్మికుల సంక్షేమం కోసం తక్షణమే సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# వ్యవసాయ విత్తనాలు పురుగుమందుల చట్టాల పై డీలర్ల అవగాహన కలిగి ఉండాలి: జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,




నాగర్ కర్నూల్ జిల్లా డిసెంబర్ 20, (నగర నిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) శుక్రవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో దేశీ శిక్షణలో భాగంగా డిప్లొమా కోర్సు పూర్తి చేసుకున్న 79 మంది విత్తన డీలర్లకు సర్టిఫికెట్లను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ..... డిప్లొమా ఇన్ అగ్రికల్చర్ సర్వీసెస్ ఫర్ ఇన్‌పుట్ డీలర్స్– దేశీ' పేరుతో అందించే ఈ కోర్సు కాల వ్యవధి ఒక ఏడాది. కేవలం డీలర్లను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన కోర్సుకు. పంటలకు ఉపయోగించే ఎరువులు, చీడపీడల నివారణకు వాడే పురుగుమందులకు ప్రామాణికం ఏంటి, ఏ ప్రాతిపదికన వాటిని వినియోగించాలి. విక్రయించే డీలర్లకూ ఈ విషయంలో పూర్తి అవగాహన లేని పరిస్థితి. వీటన్నింటికి పరిష్కారంగా దిశగా దేశీ కోర్సు అందుబాటులో ఉందన్నారు. ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు విక్రయించే డీలర్లకు వాటి అవసరం, వినియోగంపై శాస్త్రీయమైన అవగాహన కల్పించే లక్ష్యంతో డిప్లొమా కోర్సును కేంద్ర వ్యవసాయ శాఖ అందిస్తుందన్నారు. శిక్షణలో ముందుగా నేల రకాలు, వాటి స్వభావం, భూ సంరక్షణ వంటి అంశాలను డీలర్లకు వివరిస్తారు. సేంద్రీయ వ్యవసాయం గురించి అవగాహన కల్పిస్తారు. పరిశోధన కేంద్రాలు, ప్రయోగశాలలు, వ్యవసాయ క్షేత్రాలకు తీసుకెళ్లి డీలర్లకు శిక్షణ ఇస్తారన్నారు. రసాయనాల వాడకం వల్ల తలెత్తే నష్టాలు, భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందులను వివరిస్తారని తెలిపినారు . జిల్లాలో ఇప్పటి వరకూ 79 మంది డీలర్లు శిక్షణ పూర్తి చేసుకున్నారు. కోర్సు వ్యయంలో సగం కేంద్ర ప్రభుత్వం ఇస్తుండగా మిగతాది డీలర్లు భరించాల్సి ఉంటుంది. ఈ శిక్షణ వల్ల తమకు ఎంతగానో ప్రయోజనం ఉందని డీలర్లు చెబుతున్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులు చెప్పే విషయాలు అనుసరించటానికి అనువుగా ఉండటంతో తమ వద్దకు వచ్చే రైతులకు వివరిస్తామంటున్నారు. శిక్షణ పూర్తి చేసుకుని డిప్లమా పట్టా పొందిన డీలర్లను జిల్లా కలెక్టర్ అభినందించారు. నాగర్ కర్నూలు జిల్లాలో 446 ఎరువుల డీలర్లు మరియు 556 పురుగుమందుల డీలర్లు ఉన్నారని తెలిపారు. విత్తనాల డీలర్లు రైతులతో అవినాభావ సంబంధాలు కలిగి ఉండి, రైతులకు ప్రయోజనాలు చేకూరేలా ఎరువు మందుల వాడకం, విత్తనాలు నూతన వ్యవసాయ పద్ధతులపై స్థానికంగా రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి, రైతులు వ్యవసాయంలో అధిక లాభాలు పొందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జీవి రమేష్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి జగదీష్, మండల స్థాయి వ్యవసాయ అధికారులు డిప్లమా కోర్సులు పూర్తి చేసుకున్న డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం గారూ... ఆటో కార్మికుల గోడు పట్టించుకోండి- బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు చింతల నందకిషోర్ గుప్తా

- ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్



రాజేంద్రనగర్, డిసెంబర్ 20(నగరనిజం ప్రతినిధి):ఆటో కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని భారతీయ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చింతల నందకిషోర్ గుప్త ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల సందర్భంగా ఆటో కార్మికులకు తప్పుడు హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో రెక్కాడితే గానీ డొక్కాడని ఆటో కార్మికుల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆటలాడుకుంటోందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగిస్తే ఏటా ఆటో కార్మికులకు 12 వేల ఆర్థిక సాయంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ తప్పుడు హామీలు ఇచ్చి మోసం చేసిందని చింతల నందకిషోర్ గుప్తా విమర్శించారు. అధికారంలోకి వచ్చి ఏడాది కాలం గడుస్తున్నా ఆటో కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇదే సందర్భంలో సందట్లో సడేమైయా లాగా ప్రతిపక్ష పార్టీల నేతలు ఆటో కార్మికుల సమస్యలపై మొసలి కన్నీరు కారుస్తూ మోసం చేస్తున్నాయని చింతల నందకిషోర్ గుప్తా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆటో కార్మికుల సంక్షేమంపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా సరే తక్షణమే ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఏట 12 వేల ఆర్థిక సాయంతో పాటు కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని చింతల నందకిషోర్ గుప్తా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు తీవ్రతరం చేస్తామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.

# ' ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం '



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 20 ( నగరనిజం ) : అబ్దుల్లాపూర్మెట్ మండల పరిధిలోని బండరావిరాల ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వయం పరిపాలన దినోత్సవానికి మండల విద్యాధికారి జగదీశ్వర్ హాజరై మాట్లాడుతూ... పిల్లలందరూ చిన్నప్పటినుండే మంచి నడవడికను, మంచి అలవాట్లను, పెద్దల పట్ల విధేయతను, చిన్నపిల్లల పట్ల ఆప్యాయతను కలిగి ఉండాలని సూచించారు. చక్కటి క్రమశిక్షణతో మెలగాలని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని తెలిపారు. చిన్ననాటి నుండే లక్ష్యాన్ని ఏర్పరుచుకొని, వాటి సాధన కొరకు నిరంతరం కృషి చేయాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి చిన్నప్పటి నుండే లక్ష్యాన్ని ఏర్పర్చుకుని, దాన్ని సాధించే వరకు వెనకడుగు వేయవద్దని తెలిపారు. ఉన్నత లక్ష్యం దిశగా అడుగులు వేసి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని ఆకాంక్షించారు. సమయాన్ని వృధాగా చేయకుండా సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఒక సమయపాలనను నిర్దేశించుకుని, దాన్ని అమలుచేస్తూ అనుకున్న లక్ష్యాన్ని సాధించే వరకు విశ్రమించొద్దని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీధర్, జగదీశ్, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీజేపీ బలపడటం అత్యంత ప్రమాదకరం

- డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు దుర్మార్గం
- రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న మతోన్మాదులు
- హిందూ దేశంగా మార్చేందుకు ఆర్ఎస్ఎస్ కుట్ర
- కేసిఆర్ ను తలపించేలా రాష్ట్రంలో రేవంత్ పరిపాలన
- బీఆర్ఎస్ చేసిన తప్పులే రేవంత్ రెడ్డి సర్కార్ చేస్తోంది
- మూసీ ప్రక్షాళన పేరుతో ప్రభుత్వం రాజకీయాలు మానుకోవాలి
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఎర్రజెండా పోరాటం
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్వెస్లీ
- అట్టహాసంగా యాచారం సీపీఐ(ఎం) 8వ మహాసభలు






ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 20 (నగరనిజం) : బీజేపీ బలపడటం దేశానికీ అత్యంత ప్రమాదకరమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్వెస్లీ అన్నారు. మోడీ ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని అన్నారు. డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు దుర్మార్గం అన్నారు. శుక్రవారం యాచారం మండల సీపీఐ(ఎం) 8వ మహాసభలు మండల కేంద్రంలోని డీఎస్ఆర్ గార్డెన్ లో అట్టహాసంగా నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో కామ్రేడ్ జాన్వెస్లీ మాట్లాడారు... ప్రతిపక్ష ముఖ్యమంత్రి కేజ్రీవాల్, కవితను అరెస్టు చేసి జైల్లో పెట్టిన మోడీ ప్రభుత్వం సోలార్ విద్యుత్ కొనుగోలు వ్యవహారంలో రూ.20 వేల కోట్ల లంచాలు ఇచ్చినట్లు వస్తున్న ఆరోపణలపై ఆదానీనీ ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఒకవైపు అంబేద్కర్ ను పొడుగుతునే ఇంకోవైపు రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ రాజ్యాంగ విలువలను సర్వనాశనం చేస్తున్నారని ఆరోపించారు. ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లోనే దేశంలో రాజ్యాంగాన్ని అమలు చేయకుండా సిద్ధాంతాలను అమలు చేస్తుందన్నారు. ఆర్ఎస్ఎస్ చాలా ప్రమాదకరంగా మారిందని పేర్కొన్నారు. భారత దేశాన్ని హిందూ దేశంగా మార్చడానికి పన్నాగం పన్నుతుందని ఆరోపించారు. దేశంలో ఎంతో విలువైన సంస్థలను అంబానీ, ఆదానిలకు కట్టబెడుతూ సంస్థలను నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం బడా పారిశ్రామికవేత్తలకు, పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తోందన్నారు. కులమతాలను రెచ్చగొడుతూ మోడీ కాలం గడుపుతున్నారని విమర్శించారు. అంబానీ, అదానీలను ప్రోత్సహిస్తూ దేశంలో ఆర్థిక దోపిడికి పాల్పడుతున్నారని అన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ చేసిన తప్పులే రేవంత్ రెడ్డి సర్కార్ చేస్తున్నదని ఆరోపించారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలను పూర్తి స్థాయిలో అమలు చేయాలన్నారు. ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 11 మాసాలు అవుతున్న ఇచ్చిన హామీలైన రైతుల రుణమాఫీ,రైతు భరోసా, వ్యవసాయ కార్మికులకు 12000, కౌలు రైతులకు సహాయం, మహిళలకు 2500, అర్హులైన పేదలకు ఐదు లక్షలకు ఇంటి నిర్మాణం వంటి హామీలు నేటికీ అమలుకు నోచుకోలేదని విమర్శించారు. మూసి సుందరీకరణ కోసం పేదల ఇండ్లు కూల్చడం సరికాదన్నారు. ప్రజా సమస్యలను ఎజెండాగా తీసుకొని భవిష్యత్తులో సమరశీల పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అంతకుముందు ఈ మధ్య కాలంలో అమరులైన కామ్రేడ్లకు మహాసభ సంతాప తెలిపింది. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కాడిగల్ల భాస్కర్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.సామెల్, పి.యాదయ్య, మధసూదన్ రెడ్డి, డి. జగదీష్, జిల్లా కమిటీ సభ్యులు పి.అంజయ్య, మండల కమిటీ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**• 17 మందితో నూతన కమిటీ, సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా అల్లంపల్లి నర్సింహా**

యాచారం మండల సీపీఐ(ఎం) నూతన కమిటీని 17 మందితో ఎన్నుకున్నారు. సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా అల్లంపల్లి నర్సింహ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం యాచారం మండల కేంద్రంలోని డీఎస్ఆర్ గార్డెన్ లో జరిగిన 8 వ మహాసభలల్లో అలంపల్లి నర్సింహ మండల కార్యదర్శిగా ఎన్నికయ్యారు. కాగా పి.అంజయ్య, పెండ్యాల బ్రహ్మయ్య, అలంపల్లి జంగయ్య, చందూనాయక్ కార్యదర్శివర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. కాగా ఎంజే.వినోద్, పి.వెంకటయ్య, కావాలి జగన్, పెద్దయ్య, అచ్చన పద్మ, మౌనిక, విప్లవ్ కుమార్, లాజర్, ఉడుతల జంగయ్య, మండల బాలరాజ్, ఎండీ.జాహంగీర్, తావునాయక్ మండల కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్వెస్లీ, జిల్లా కార్యదర్శి భాస్కర్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధార్థ కళాశాలలో ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ వర్క్ షాప్



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 20 ( నగరనిజం ) : సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ టాపిక్ మీద రెండు రోజులుగా నిర్వహించిన వర్క్ షాప్ శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి.శేఖర్ బాబు మాట్లాడుతూ.. కొత్త ఇన్నోవేటివ్ ఆలోచనలకు ఎలా రైట్స్ తీసుకోవాలి ఎలా ఫైల్ చేసుకోవాలో వర్క్ షాప్ ద్వారా అధ్యాపకులు, స్టూడెంట్స్ తెలుసుకోవచ్చునని చెప్పారు. ఈ వర్క్ షాప్ కు చీఫ్ గెస్ట్ గా వచ్చినటువంటి డాక్టర్ దాసరి అయోధ్య, అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ పేటెంట్స్ అండ్ డిసైన్ మినిస్ట్రీ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ యొక్క ముఖ్య ఉద్దేశం దాని ప్రాముఖ్యత ఎలా ఫైలింగ్ చేసుకోవాలి రైట్స్ ఎలా పొందాలో సవివరంగా వివరించారు. అంతే కాకుండా అధ్యాపకులకు స్టూడెంట్స్ కి ఉన్న సందేహాలకు సరైన సమాధానం ఇస్తూ మోటివేట్ చేశారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్ అయినటువంటి డాక్టర్ మారుగోని వెంకటేశం మాట్లాడుతూ.. ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ అంటే ప్రొడక్ట్స్ ఆఫ్ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ అని వివరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన అధ్యాపకులు స్టూడెంట్స్ ఈ వర్క్ షాప్ వల్ల అవగాహన చేసుకుని రైట్స్ కి ఫైల్ చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ జి. నాగయ్య, సెక్రెటరీ డాక్టర్ డి ప్రదీప్ కుమార్ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# హెూంశాఖ నుంచి అమిత్‌షాను భర్తరఫ్ చేయాలి

- దేశ ప్రజలకు మోడీ, షా లు క్షమాపణలు చెప్పాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్వెస్లీ
- యాచారంలో సాగర్ రహదారిపై సీపీఐ(ఎం) నిరసన



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 20 ( నగరనిజం ) : పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ బద్ధంగా పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికై హెూంశాఖ మంత్రిగా రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన అమిత్ షా అంబేద్కర్ పై అహంకార పూరితమైన వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్వెస్లీ అన్నారు. ఈ వ్యాఖ్యలను ప్రతి ఒక్కరు ఖండించాలని, కేంద్రమంత్రి వర్గం నుండి ఆయనను వెంటనే బర్త రఫ్ చేయాలని డిమాండ్ చేశారు. పార్లమెంటులో అంబేద్కర్ పై అమిత్ అహంకార పూరిత వ్యాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం యాచారం మండల కేంద్రంలోని సాగర్ రహదారిపై సీపీఐ(ఎం) నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మత అహంకారంతో అంబేద్కర్ ఏమైనా దేవుడా! ఆయనను పదే పదే స్మరించడం కన్నా దేవుడిని స్మరిస్తే స్వర్గానికి వెళతారని అమిత్ షా అంబేద్కర్ ను అవమానపరిచే విధంగా వ్యాఖ్యానించడం దుర్మార్గమని దుయ్యబట్టారు. అమిత్ షా ను వెంటనే పార్లమెంటరీ సభ్యత్వం రద్దు చేయాలని, కేంద్ర హెూం శాఖ మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే దేశ ప్రజలకు మోడీ, అమిత్ షా లు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కాడిగల్ల భాస్కర్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.యాదయ్య, బి. సామేల్, డి.జగదీష్, మధుసూధన్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు అలంపల్లి నర్సింహా, పి.అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు పెండ్యాల బ్రహ్మయ్య, అలంపల్లి జంగయ్య, చందూనాయక్, మండల కమిటీ సభ్యులు, సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పారదర్శకంగా జరగాలి

- ఎంపికలో ఎంటువంటి రాజకీయ జోక్యం లేకుండా చూడాలి
- అర్హులకు రేషన్ కార్డులు, పించన్లు మంజూరు చేయాలి
- కుంట్లూర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఈదమ్మల బలరాం



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 20 ( నగరనిజం ) : ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పారదర్శకంగా జరగాలని పెద్ద అంబర్పేట్ మున్సిపల్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఈదమ్మల బలరాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లను కేటాయించి నిరుపేదలను ఆదుకోవాలన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ...అర్హులైన పేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. ప్రభుత్వం ఇండ్లు ఇస్తుందని గ్రామాల్లోని పేదలు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారని అన్నారు. గ్రామాల్లో అధికారులు సర్వేలు నిర్వహిస్తున్నారని, ఇందిరమ్మ కమిటీలను కూడా గ్రామాల్లో వేశారన్నారు. అందులో నిజమైన లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని ఆయన కోరారు. ఇండ్లు లేక ఇరుకు గదుల్లో జీవనం సాగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి వారిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంటి స్థలం సైతం కేటాహించి, ఇండ్లు నిర్మించి ఇస్తే నిరుపేదలను అదుకున్నవారవుతారని తెలిపారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై గ్రామాల్లో పేదలు ఎన్నో ఆశలు పెట్టుకొని జీవనం సాగిస్తున్నారన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. అధికారులు, రాజకీయ ఒత్తిడులకు గురి కాకుండా నిజమైన అబ్దిదారులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో రాజకీయాలకు అతీతంగా జరగాలని కోరారు. అర్హులైన వారికి ఇందిరమ్మ మంజూరు చేసి రూ.5 లక్షలతో నిర్మించి ఇవ్వాలన్నారు. రైతు పండించిన ప్రతి పంటకు బోనస్ ఇవ్వాలన్నారు. మిగిలి ఉన్న రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను పకడ్బందీగా అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ' అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు '



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 20 ( నగరనిజం ) : ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఖాళీ స్థలం ఉంటే రూ.5 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని పెద్ద అంబర్పేట్ మున్సిపల్ 4 వ వార్డు కౌన్సిలర్ వద్దేపల్లి విద్యా విజేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క నిరుద్యోగినికైనా ఉద్యోగాలు ఇచ్చిన దాఖలాలు ఉన్నాయా అని వారు ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల పక్షపాతి అని అన్నారు. ఉచిత కరెంటు, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం, ఏకకాలంలో రైతు రుణమాఫీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో సఫలమైందన్నారు. పదేండ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఏం చేసిందని వారు ప్రశ్నించారు. పదేండ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దివాలా తీసిందన్నారు. సంక్రాంతి తర్వాత రైతులకు రైతు భరోసా డబ్బులు సైతం అమలు చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని అన్నారు. ప్రజా ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని వారు కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వారు పేర్కొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

- ఆటో యూనియన్ సమస్యలను పరిష్కరించాలి
- ప్రతి ఆటో డ్రైవర్ కు రూ.12 వేల రూపాయలు ఇవ్వాలి
- ఇబ్రహీంపట్నం ఆటో యూనియన్ జేఏసీ చైర్మన్ వేణుగోపాల్ రావు



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 20 ( నగరనిజం ) : అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ఇబ్రహీంపట్నం ఆటో జేఏసీ యూనియన్ చైర్మన్ వేణుగోపాల్ రావు అన్నారు. హైదరాబాదులో జరగనున్న ఆటో యూనియన్ల మహాధర్నా నేపథ్యంలో శుక్రవారం ఇబ్రహీంపట్నం ఆటో యూనియన్ జేఏసీ చైర్మన్ వేణుగోపాలరావుని, జేఏసీ నాయకులను ఇబ్రహీంపట్నం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి సర్కార్ ఆటో కార్మికుల పట్ల అత్యంత కర్కషంగా వ్యవహరిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. పేద ప్రజలపై రేవంత్ రెడ్డి సర్కార్ పగ పట్టిందని, ఆటో నడుపుతూ జీవనోపాధి పొందుతున్న నిరుద్యోగుల పట్ల ప్రభుత్వ వైఖరి సరైంది కాదన్నారు. ప్రభుత్వం లక్షలాది మందికి ఉపాధి చూపుతున్న ఆటోరంగంపై సానుభూతితో వ్యవహరించాల్సింది పోయి ఈ విధంగా కక్షపూరితంగా వ్యవహరించడం సరి కాదని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఔటర్ రింగ్ రోడ్డు అవతలి వరకే ఆటో నడపడం అనే అంశాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వం వెంటనే ప్రతి ఆటో డ్రైవర్ కు రూ.12 వేల రూపాయలను అందించాలని, ఫిట్నెస్ టాక్స్, ఇన్సూరెన్స్ లను ప్రభుత్వమే ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లపై ఆటో డ్రైవర్లకు ఫీజులను ఎత్తివేయాలన్నారు. అరెస్ట్ అయిన వారిలో సీనియర్ నాయకులు సద్గుణ చారి, రాములు, పోల్కంపల్లి శ్రీనివాస్, వినోద్, రవి, సురేష్, మాదాసు రవి, ప్రభుదాస్, యాదయ్య, మంది రవీందర్, శ్రీకాంత్, శ్రీనివాస్, దేవనమోని శ్రీనివాస్, అంకిళ్ల రాజు, నరసింహ, అంకిల్ల కృష్ణ, బుద్రమోని పోచయ్య, తదితరులున్నారు.

# కాంగ్రెస్ ఏడాది పాలనలో సంక్షేమం కరువు

- కాంగ్రెస్ అరాచకాలను, విధానాలను ప్రజల్లో ఎండగడతాం
- మంచాల మండల బీఆర్ఎస్ అధ్యక్షులు చీరాల రమేష్



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 20 ( నగరనిజం ) : కాంగ్రెస్ ఏడాది పాలనలో అభివృద్ధి,సంక్షేమం పూర్తిగా కరువైందని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చీరాల రమేష్ విమర్శించారు. శుక్రవారం మంచాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ఏడాది పాలనలో అభివృద్ధి పూర్తిగా కరువైందని దుయ్యబట్టారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైదన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ పై కక్షపూరితంగా కేసులు బనాయించడం దుర్మార్గమని అన్నారు. కేవలం కల్లిబోల్లి మాటలతో రేవంత్ రెడ్డి పబ్బం గడుపుతున్నారని అన్నారు. కనీసం ప్రభుత్వం గురుకులాల విద్యార్థుల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలో రాకముందు ఫార్మాసిటీని రద్దు చేస్తామని చెప్పి నేడు అధికారంలోకి వచ్చాక మాట మార్చిందన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని రేవంత్ రెడ్డి నిరంకుశ విధానాలను అవలంబిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానిధి ప్రజా ప్రభుత్వం కాదని ప్రజా దోపిడీ పాలన అని ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను,అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ విధానాలను ప్రజల్లో ఎండగడతామని హెచ్చరించారు. రానున్న రోజుల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బహదూర్, యువజన విభాగం అధ్యక్షులు బద్రీనాథ్ గుప్తా, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# అడ్వాన్స్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన సిస్టర్ సమత రిబ్కా



ఎల్బీనగర్/నగర నిజం : ఎస్ఆర్ఎం మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు ప్రముఖ ఇవెంజ్లిస్ట్, సిస్టర్ సమత రిబ్కా అందరికీ అడ్వాన్సుడు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రిస్మస్ ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగజేయాలని కోరారు. ఆ యేసు ఆశీస్సులు, ఆశీర్వాదాలు అందరిపై ఉండాలని కోరారు. ఎవరికైనా తమ మినిస్ట్రీస్ ద్వారా ప్రార్థనలు, సువార్త, ఆశీర్వాదాలు కావాలనుకుంటే , 9949035380, 7997563407 నెంబర్లకు సంప్రదించాల్సిందిగా కోరారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరం
## -తోట మహేష్ యాదవ్-



కొత్తపేట్/నగర నిజం : సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతమంది పేదలకు మేలు చేకూరుస్తూ వారికి వైద్య.భారాన్ని తగ్గిస్తుందని చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్ అన్నారు. ఈ మేరకు నల్లగొండ జిల్లా మోతె గ్రామానికి చెందిన దోష పాటి అంజమ్మ కడుపు నొప్పికి సంబంధించిన వ్యాధితో బాధపడుతూ వనస్థలిపురంలోని అమృత హాస్పిటల్ లో చికిత్స పొందింది. ఆర్థిక పరిస్థితులు బాగా లేక సీఎం రిలీఫ్ ఫండ్ కి దరఖాస్తు చేసుకుంది. ఆమెరకు ఆమె 42,500 చెక్కును శుక్రవారం నాడు తోట మహేష్ యాదవ్ చేతుల మీదుగా అందుకుంది. ఈ సందర్భంగా తోట మహేష్ యాదవ్ మాట్లాడుతూ సీ.ఎం. రిలీఫ్ ఫండ్ తో ఎంతో మంది పేదలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు శ్రీశైలం పాల్గొన్నారు.

# త్రినీటి గాస్పెల్ చర్చ్ లో సెమీ క్రిష్టమస్ వేడుకలు



ఎల్బీనగర్, డిసెంబర్ 20 (నగరనిజం) :ఎల్బీనగర్ నియోజకవర్గం, తపోవన్ కాలనీలో త్రినీటి గాస్పెల్ చర్చ్ వ్యవస్థాపకులు, రెవరెండ్ కే.సుదర్శన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య ప్రసంగికులుగా దైవజనులు బ్రదర్ ఉపేంద్ర పాల్గొని చక్కని ఉపమానాలతో సువార్తను అందించారు. చిన్నారులు, మహిళల ఆట పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ ఫౌండర్ ప్రెసిడెంట్ అర్చ్ బిషప్ ఎం ఎస్ దయానంద్ హాజరై సువార్త అందజేసి, అందరికి క్రిష్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. యూత్ సభ్యులు, సంఘస్తులతో కలసి సుదర్శన్ దంపతులు కేక్ కట్ చేసి క్రిష్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. చివరగా అందరూ కొవ్వొత్తులు వెలిగించి క్రిష్టమస్ సంబరాలకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దైవజనులు సుదర్శన్ మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం మా ప్రార్థన మందిరంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. లోక రక్షకుడు పుట్టిన ఈ నెల ఎంతో పవిత్రమైనదని...ఆయనను ప్రార్థిస్తే ఎలాంటి కోరికలైన నెరవేరుతాయని తెలిపారు. ఆ యేసు దయవల్ల ప్రజలందరూ బాగుండాలని కోరారు. కార్యక్రమంలో ఎల్బీనగర్ కు చెందిన పాస్టర్లు, పాస్టరమ్మలు, దైవజనులు, దైవ సేవకులు, విశ్వాసులు పాల్గొన్నారు.



# వినతిపత్రాన్ని ప్రభుత్వానికి అందజేస్తాం
## టీపీసీసీ అధికార ప్రతినిధి, స్పోక్స్ పర్సన్ గౌరీ సతీష్




మొయినాబాద్ సంబర 20 (నగర నిజం )నాయకుల, గ్రామస్తుల వినతిపత్రాన్ని ప్రభుత్వానికి అందించే కృషిచేస్తామని టీపీసీసీ అధికార ప్రతినిధి, స్పోక్స్ పర్సన్ గౌరీ సతీష్, చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జీ భీమ్భరత్లు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అజీజ్ నగర్ లో గల భీమ్ భరత్ కార్యాలయంలో చిలుకూరు గ్రామస్తులు వినతిపత్రాన్ని గౌరీసతీష్, భీమ్ భరత్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ మొయినాబాద్ మున్సిపాలిటీ కాకుండా చిలుకూరు బాలాజీ పేరును పెట్టాలని కోరుతూ దీనికి ప్రభుత్వానికి అందజేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన వినతిపత్రాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామనీ తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో వీరభద్రస్వామి, కనగళ్ల రాజు, , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానయ్య, బాకారం మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి మాజీ సర్పంచ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# కొత్త మున్సిపాలిటీకి చిలుకూరు బాలాజీ పేరు పెట్టాలి



మొయినాబాద్ డిసెంబర్ 20( నగర నిజం ) తెలంగాణ రాష్ట్ర తిరుపతిగా పేరొందిన చిలుకూరు బాలాజీ పేరును కొత్తమున్సిపాలిటీకి పెట్టాలని చిలుకూరు మాజీ ఉపసర్పంచ్లు సుధాకర్ రెడ్డి ఆంధ్రా నాయకులు జె.సత్యనారాయణ ముదిరాజ్, పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని హిమాయత్ నగర్ చౌరస్తాలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకున్న మున్సిపాలిటీలను అభినందిస్తున్నామని పేర్కొన్నారు. అందులో భాగంగా మొయినాబాద్ మున్సిపాలిటీ పేరు కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందిన తెలంగాణ తిరుపతిగా పేరుపొందిన చిలుకూరు బాలాజీ పేరును పెట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. మొయినాబాద్ మండలంలోనే అత్యధిక రెవెన్యూతో పాటు జనాభా, ఓటర్లు మండలంలోనే అధికంగా ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయంలో మొయినాబాద్ కాకుండా చిలుకూరు బాలాజీ పేరును పెడితే బాగుంటుందని అన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య చొరవతో చిలుకూరు బాలాజీ పేరును పెట్టేలా చూడాలని వారు కోరారు. ఈ సమావేశంలో , మక్బుల్, శ్రీనివాస్ ముదిరాజ్ రాజేందర్ గౌడ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# ఆరు గ్యారంటీలను అమలు చెయ్యాలి సిపిఎం



గట్టుప్పల (నగరనిజం):ప్రతినిది రమేష్ :డిసెంబర్20) కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, పూర్తిస్థాయిలో రైతులకు రుణమాఫీ, రైతు భరోసా నిధులను విడుదల చేయాలని, ఆరు గ్యారంటీలను అమలు చేయాలని స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ముందు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా ,నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చిందని, ఇప్పుడు వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమవుతుందని విమర్శించారు, ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేస్తా అని చెప్పిన ప్రభుత్వం ఇంకా పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదని, రైతు భరోసా కింద రైతులకు ఇప్పటివరకు వర్షాకాలం పంటసాయం అందలేదని తెలిపారు, వెంటనే ప్రభుత్వం రుణమాఫీ తో పాటు రైతు భరోసా నిధులను రైతు ఖాతాలో జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం అర్హులైన పేదలందరికీ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇందులో ఎలాంటి రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా అర్హులకు ఇండ్లు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ రాములు ని కోరడం జరిగింది, ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు చాపల మారయ్య, మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్, అచ్చిని శ్రీనివాస్, వల్లూరు శ్రీశైలం, పరసగోని యాదయ్య, కక్కునూరి నగేష్, పెదగాని నరసింహ, రావుల నరసింహ, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు కట్ట లింగస్వామి, పరసగోని రాములు, నరసింహ, రాములు, ముసుకు బుచ్చిరెడ్డి, కర్నాటి యాదయ్య, దుబ్బాక శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలపై నిరసన:బొడ్డు బిక్షపతి గౌడ్



**హైదరాబాద్ / నగరనిజం :** తెలంగాణ హైకోర్టు గేట్ నంబర్ 4 ముందు టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో టీపీసీసీ లీగల్ సెల్ న్యాయవదులు అధిక సంఖ్యలో గుమికుడి పార్లమెంట్ లో కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమితాషా అంబేద్కర్ పట్ల చేసిన వాక్యాలపై నిరసన తెలుపుతూ అమితాషాని వెంటనే మంత్రి వర్గం నుంచి భర్తరఫ్ చేయాలనీ టీపీసీసీ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో





టీపీసీసీ అధికార ప్రతినిధి రాపర్తి వెంకటేష్ , టీపీసీసీ రంగారెడ్డి జిల్లా చైర్మన్ బొడ్డు బిక్షపతి గౌడ్ , హైదరాబాద్ చైర్మన్ కిషన్ రాజ్ చౌహాన్ , జెనరల్ సెక్రటరీ మోమిన్ రోషన్ ,ఈ దేవాగౌడ్ , తారీగొప్పుల మహేందర్ , గుండ్లపల్లి సత్యనారాయణ , శారదా కటకం , సుధారాణి , అవనగంటి నాగిరెడ్డి , గజ్జల సైదిరెడ్డి , నాలాబోలు సత్యనారాయణ రెడ్డి , పోతాంశెట్టి మనోజ్ మొదలుగు అనేక సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ-రేసులోకి ఈడీ

**ఏసీబీ కేసు వివరాలను తెలుసుకుంటున్న ఈడీ**
**కేటీఆర్ మెడకు మనీలాండరింగ్ కేసు!**



ఇప్పటివరకు రాష్ట్రానికే పరిమి తం అయ్యిందనుకుంటున్న ఏసీబీ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్పై ఫార్ములా ఈ-రేస్ వ్యవహారంలో ఏసీబీ నమోదుచేసిన కేసు వివరాలను కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తెలుసుకుంటోంది.ఫార్ములా ఈ రేస్ వ్యవహారంలో ఇప్పటివరకు అంటీముట్టనట్టుగా వ్యవహరిస్తున్న ఈడీ.. ఏసీ బీ కేసు నమోదుచేయగానే రంగప్రవేశం చేసింది. ఇందులో భాగంగానే ఏసీబీ నమోదుచేసిన కేసు తాలూకు ఎఫ్ఐఆర్, కేసు వివరాలు, అధికారుల నుంచి వచ్చిన రికార్డులు, వివరణలు, కేటీఆర్ విచారణకు గవర్నర్నుంచి వచ్చిన అనుమతి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి వచ్చిన లేఖ.. తదితర కాపీలనుకూడా ఏసీబీ అధికారులను ఈడీ అధికారులు అడిగినట్టు విశ్వసనీయంగా తెలిసింది.ఫార్ములా ఈ-రేస్ కేసులో భారీగా అవినీతి జరిగిందనే దానిపై ఏసీబీ కేసు నమోదు చేయగా.. ఇందులో రూ. 46 కోట్ల మేర విదేశీ కరెన్సీ రూపంలో చెల్లింపులు జరపడంపై ఇప్పుడు ఎన్ఫోర్స్మెం ట్ డైరెక్టరేట్ దృష్టి సారించనున్నట్టు తెలుస్తుంది. ఈ అంశాన్ని ఆధారంగా చేసుకునే ఏసీబీ నుంచి ఎఫ్ఐఆర్, ఇతర సమాచారాన్ని, రికార్డులను ఈడీ అడిగినట్టు తెలు స్తుంది.ఇటు ప్రభుత్వం నుంచిగానీ.. అటు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నుంచిగానీ ఎలాంటి అనుమతిలేకుండానే నేరుగా రూ. 55 కోట్లను హెచ్ఎండీఏ ఈ నిర్వాహక సంస్థకు చెల్లించడం.. అందులోనూ రూ. 46 కోట్ల మొత్తాన్ని డాలర్ల రూపంలో చెల్లించడం.. మనీ ల్యాండరింగ్ కిందకు వస్తుందని, అందుకే పీఎంఎల్ఏ చట్టం కింద ఈ అంశంపై ఈడీ కేసు నమోదుచేసే అవకాశం స్పష్టంగా కనపడుతోంది.ఫార్ములా ఈ-రేస్ వ్యవహారంలో హెచ్ఎండీఏ నుంచి నేరుగా డాలర్ల రూపంలోకి డబ్బులను మార్చి ఎఫ్ఈఓకు చెల్లించడానికి అప్పటి మంత్రి కేటీఆర్ అనుమతిచ్చినట్టుగా ఐఏఎస్ అధికారి అర్వింద్కుమార్ ఇచ్చిన వివరణలోనూ ఉన్నట్టు సమాచారం. దీనితోనే కేటీఆర్ను విచారించడానికి అనుమతి కోరుతూ.. ఏసీబీ నుంచి ప్రభుత్వం ద్వారా గవర్నర్కు లేఖ వెళ్లింది.దీనిని పరిశీలించిన గవర్నర్ విచారణకు అనుమతిస్తూ.. ప్రభుత్వానికి లేఖను పంపించారు. దీనిని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తిరిగి ఏసీబీకి పంపించారు. ఇప్పుడు ఈ రికార్డుల న్నింటినీ ఈడీకూడా అడిగినట్టు తెలుస్తుంది. ఈ సమాచారమంతా సేకరించడం ముగియగానే.. లోతుగా పరిశీలించి ఈడీ కేసు నమోదు చేయనుంది. దీనితో కేటీఆర్ మెడకు ఈడీ కేసుకూడా చుట్టుకోనుంది.

# దిల్సుఖ్నగర్ షోరూమ్లో "మైన్" డైమండ్ షో

## మలబార్ గోల్డ్ డైమండ్స్ షోరూమ్లో 20డిసెంబర్ నుండి24డిసెంబర్ 2024 వరకు.






దిల్సుఖ్నగర్/నగరనిజం:ప్రపంచంలోఅతిపెద్దజ్యూవెలరీసంస్థఒకటైనమలబార్గోల్డ్డైమండ్స్మ దిల్సుదఖ్న2గర్షోరూంలో "మైన్" డైమండ్షోనిప్రారంభించింది.మలబార్గోల్డ్డైమండ్స్అతివేగంగాపెరుగుతున్ననమ్మకమైనజ్యూవెలరీబ్రాండ్మలబార్గ్రూప్సంబందించిన మూలైనసంస్థ. ఈ సంస్థతమ దిల్సుఖ్నగర్ షోరూంలోప్రత్యేకవజ్రాభరణాలప్రదర్శననుప్రారంభించారు. ఈ డైమండ్షోనిముఖ్యఅతిథులుగా గారిచే, వినియోగదారులు, శ్రేయోభిలాషులు, మరియుమలబార్గోల్డ్డైమండ్ప్రతినిధులసమక్షంలోప్రారంభించారు. ఈ డైమండ్షోలోరోజూధరించేనగలు, వివాహఆభరణాలు, లైట్వెయిట్ఆభరణాలు,పురుషులఆభరణాలసముదాయాన్ని అందిస్తున్నారుమీకునచ్చిసొంతంచేసుకొనేవిధంగాకేవలం మలబార్గోల్డ్డైమండ్స్దిల్సునఖ్నచగర్ షోరూంలో 20డిసెంబర్నుండి24డిసెంబర్2024 వరకుఈ డైమండ్షోకొనసాగుతుందిఅనిషోరూంహెడ్రదీప్ కుమార్గారుతెలియజెసారు.ఈ డైమండ్ షో లో భాగంగా, వజ్రాభరణాల కొనుగోలు పై వజ్రాల విలువలో25% వరకు తగ్గింపు పొందండి. పాత వజ్రాభరణాల ఎక్స్ఛేంజి పై 100% విలువను పొందండి. ఈ ఆఫర్లు 2025 జనవరి 12 వరకు మాత్రమే, షరతులు వర్తిస్తాయివినియోగదారులుకొనుగోలుచేయాలనుకున్నబంగారంవిలువలో10%ముందుగాచెల్లించిఅడ్వాన్స్బుకింగ్సదుపాయాన్నిపొందవచ్చు. తద్వారాభవిష్యత్తులోపెరిగేబంగారంధరలనుండిలబ్ధిపొందవచ్చు. ఈఆఫరుద్వారానగలుకొనుగోలుచేసినవారు, బుక్చేసినరోజుధరలేదాకొనుగోలుచేసినరోజుధర, ఏధరతక్కువఉంటేఆధరచెల్లించేసదవకాశంఉంది. మలబార్గోల్డ్డైమండ్స్నిబద్ధతలోభాగంగా, తమవినియోగదారులకు 11న్యాయమైనవాగ్దానాలనుఅందిస్తుంది. ఖచ్చితమైనతయారీధర, రాళ్లబరువు,నికరబరువుమరియుఆభరణాలరాళ్లవిలువతోకూడినపారదర్శకధరలపట్టి, ఆభరణాలకుజీవితకాలఉచితనిర్వహణ, పాతబంగారుఆభరణాలనుతిరిగివిక్రయించేటప్పుడుబంగారం మరియు వజ్రాల పై 100 శాతంవిలువ. నూరుశాతంబి.ఐ.ఎస్హాల్మార్క్తోధృవీకరించబడినస్వచ్ఛమైన ఊజఎఆబంగారం, అంతర్జాతీయప్రమాణాలకుఅనుగుణంగా 28-పాయింట్ల నాణ్యతపరీక్షలునిర్వహించినఎఉఎ మరియుఉఎం ధృవీకరించినవజ్రాభరణాలు, బైబ్యాక్గ్యారెంటీ, నాణ్యతనుతనిఖీచేయడానికిక్యారెట్ఎనలైజర్, జీవితకాలనిర్వహణమరియుబాధ్యతాయుతమైనమూలాలనుండి బంగారంసేకరణవంటివాగ్దానాలనుఅందిస్తుంది.

మలబార్గోల్డ్ డైమండ్స్గురించి:

విభిన్న వ్యాపార సమ్మేళనాలతో స్థాపించబడిన ప్రముఖ భారతీయ వ్యాపార సంస్థ మలబార్ గ్రూపు యొక్క ఫ్లాగ్షిప్ కంపెనీ మలబార్ గోల్డ్డైమండ్స్. భారతదేశంలోని కేరళ రాష్ట్రంలో 1993 సంవత్సరంలో స్థాపించబడిన మలబార్ గోల్డ్డైమండ్స్, నేడు 370కి పైగా షోరూములు, 14 హోల్సేల్ యూనిట్లు, కార్యాలయాలు, డిజైన్ కేంద్రాలు మరియు ఫ్యాక్టరీలతో భారతదేశం, ఆస్ట్రేలియా, కెనడా, యూకే, యూఎస్ఏ, మిడిల్ ఈస్ట్ మరియు ఫార్ ఈస్ట్ వంటి 13 దేశాల్లో బలమైన రిటైల్ నెట్వర్క్ కలిగి ఉన్నది. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అతిపెద్ద జ్యువెలరీ రిటైలర్లలో 6వ స్థానంలో నిలిచింది మరియు డెలాయిట్ యొక్క గ్లోబల్ పవర్స్ ఆఫ్ లగ్జరీ గూడ్స్ 2023 ర్యాంకింగ్లో 19వ స్థానం కైవసం చేసుకుంది.




NN
NEWS
నగరనిజం

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE